News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in


# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :292 | ఖమ్మం | బుధవారం డిసెంబర్ 3, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

- అవే ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ఉన్నతంగా నిలబెడతాయని నమ్ముతున్నాం
- విద్యాభివృద్ధిలో భాగంగానే పాల్వంచలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీ ఏర్పాటు
- స్వరాష్ట్ర కల సాకారం చేసినందునే వర్సిటీకి మన్మోహన్‌సింగ్ పేరు
- భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



# చదువు... సాగునీరు మా ప్రాధాన్యం

దేశంలో గొప్ప గొప్ప విశ్వవిద్యాలయాలు, సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించిన మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్ఫూర్తితో నీటిపారుదల, విద్యారంగాలే తెలంగాణను ప్రపంచ చిత్రపటంలో ఉన్నత స్థానంలో నిలబెడతాయని సంపూర్ణంగా విశ్వసిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యాభివృద్ధిలో భాగంగానే ఖనిజ సంపదపై పరిశోధనలు జరగాలని, అపార ఖనిజాలను గుర్తించి, సింగరేణి వంటి సంస్థలను మరిన్ని నెలకొల్పాలనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయాన్ని(ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం ఆయనిక్కడ డా.మన్మోహన్‌సింగ్ భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించారు. తొలుత పైలాన్‌ను ఆవిష్కరించి అనంతరం వర్సిటీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో విద్యార్థులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. డా.మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు (2004-2014 మధ్యకాలంలో) దేశం ఆర్థిక సంక్షోభం నుంచి సంక్షేమంలో, అభివృద్ధిలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగిందని పేర్కొన్నారు. "ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసి ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చారు. అందుకే ఆయన పేరు దేశంలో ఎక్కడా ఏ సంస్థకు పెట్టకముందే ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి పెట్టాం. ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట. గత ఎన్నికల్లో ఈ జిల్లా ప్రజలు ఆశీర్వదించి అండగా నిలిచారు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కోసం వందల ఎకరాల భూములను ఇక్కడి రైతులు ఇస్తే ఈప్రాంతం వారిని కాదని ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు ఇవ్వటంతో పాల్వంచలో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డాయి. తెలంగాణ పోరాటం సాగటానికి, రాష్ట్ర సాధనకు స్ఫూర్తినిచ్చాయి. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరును విశ్వవిద్యాలయానికి

వివరాలు 2లో..



# దిష్టి దుమారం!

## పవన్ వ్యాఖ్యల దుమారం.. ఏపీ ,తెలంగాణ మధ్య మాటల మంటలు

వివరాలు 2లో..

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ వ్యాఖ్యల కలకలం పవర్ స్టార్ బొమ్మ ఆడనీయబోమన్న కోమటిరెడ్డి
- తలతిక్క మాటలు మానుకోవాలన్న మంత్రి వాకిటి శ్రీహరి
- అవకాశవాది.. అనాలోచిత ప్రకటనలన్న అద్దంకి
- తెలంగాణ నుంచి తరిమికొడమన్న ఎమ్మెల్సీ బల్మూర్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గోదావరి జిల్లాల పర్యటన సందర్భంగా తెలంగాణ ప్రజలను, నాయకులను ఉద్దే శించి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. ఏపీ, తెలంగాణ మధ్య గ్యాప్ పెంచాయి. పవన్ కల్యాణ్ తెలంగాణకు క్షమాపణ చెప్పాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. 'పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు నన్ను బాధించాయి.. భేషరతుగా క్షమాపణ చెప్పాలి. తెలంగాణ ప్రజల దిష్టి కాదు ఆంధ్రా పాలకుల వల్ల తెలంగాణప్రజలు ఫ్లోరైడ్ విషం తాగారు..

# రాజ్ భవన్ కాదు.. ఇక నుంచి లోక్ భవన్

- తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు.. రాజ్ భవన్ పేరు మార్పు
- వలసవాద వాసనలను తుడిచిపెట్టే ఉద్దేశంలో భాగంగా పేర్లు మార్చాలని కేంద్రం నిర్ణయం
- లోక్ భవన్, లోక్ నివాస్‌లుగా మార్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర హోంశాఖ లేఖ
- ఇప్పటికే పేర్లు మార్చిన బెంగాల్, తమిళనాడు, గుజరాత్, కేరళ, అసోం, త్రిపుర, ఒడిశా




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అన్ని రాజ్‌భవన్‌లను లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందుకు

వివరాలు 2లో..



# త్వరలో ప్రపంచ యుద్ధం వస్తుంది..!

## ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు

టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు.మరో ఐదు పదేళ్లలో ప్రపంచ యుద్ధం జరగొచ్చని జోస్యం చెప్పారు. ఎందుకు యుద్ధం వస్తుంది ఎలా వస్తుంది అనే అంశాలపై స్పష్టత లేకుండా ఓ పోస్ట్ లో తన అభిప్రాయాన్ని చెప్పడం ఇంటర్నెట్ లో సంచలనంగా మారింది. 5 నుంచి 10 ఏళ్లలో యుద్ధం అనివార్యం అన్నారు. 2030నాటికి యుద్ధం ప్రారంభమవుతుందని అంచనా వేశారు.

వివరాలు 2లో..



# సిద్ధరామయ్యతో కలిసి సరదాగా బ్రేక్ ఫాస్ట్ చేశాను

- ఎమ్మెల్యేలలో విభేదాలు లేవు, మీడియానే సృష్టిస్తోందని డీకే శివకుమార్ విమర్శలు
- ప్రతిపక్షాలను ఐక్యంగా ఎదుర్కొంటామన్న సిద్ధరామయ్య
- ఇద్దరం కలిసి ముందుకు సాగుతున్నామన సిద్ధరామయ్య

కాంగ్రెస్ పార్టీలో ఐక్యత అసెంబ్లీ సమావేశాల వరకు పరిమితం కాదని, అది ఎల్లప్పుడూ ఉంటుందని కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్ స్పష్టం చేశారు. తమ ఎమ్మెల్యేలలో ఎలాంటి విభేదాలు లేవని, మీడియానే విభేదాలు సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. "అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు మాత్రమే

వివరాలు 2లో..

# హిల్ట్ పాలసీపై భారత రాష్ట్ర సమితి నిజనిర్ధారణ బృందాలు

- సీనియర్ నాయకులతో ఏర్పాటు
- రూ.5 లక్షల కోట్ల విలువైన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే యత్నం: కేటీఆర్



పరిశ్రమల భూముల అంశంలో హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్) పాలసీ పేరుతో ప్రభుత్వం భూకుంభకోణానికి పాల్పడుతోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రూ.5 లక్షల కోట్ల విలువైన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు యత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ అంశంపై పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులతో

వివరాలు 2లో..

# నేడు ప్రధానితో సీఎం భేటీ

## గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానించనున్న రేవంత్



భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని.. సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించనున్నారు. మంగళవారం రాత్రి ఢిల్లీ వెళ్లిన సీఎం... బుధవారం ఉదయం 11 గంటలకు ప్రధానితో భేటీ అవుతారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా సీఎం ఆహ్వానించనున్నారు.

వివరాలు 2లో..

# చదువు.. సాగునీరు మా ప్రాధాన్యం

పెట్టుకునే అవకాశం రావటం గొప్ప వరం.

**ప్రాజెక్టులు కేసీఆర్ ఇంట్లో కనకవర్షం కురిపించాయి**

నెహ్రూ స్ఫూర్తితోనే విద్యపరంగా ప్రతి నియోజకవర్గంలో సమీకృత గురుకులాలు, మెడికల్ కళాశాలలు ఏర్పాటుచేస్తున్నాం. కృష్ణా, గోదావరి నదీజలాలతో ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని బీడు భూముల్లో సిరులు పండించాలంటే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించుకున్నాం. గత పాలనలో సీతారామ ప్రాజెక్టుతో పాటు ఇతర సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. అవినీతి జరిగింది. ఈ ప్రాజెక్టులు మాజీ సీఎం కేసీఆర్ ఇంట్లో కనకవర్షం కురిపించాయి. పొలాల్లో నీళ్లు పారలేదు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఖమ్మం జిల్లాకు నిధులు ఇచ్చే బాధ్యత తనదని చెప్పారు.

**మంచోళ్లే సర్పంచులు కావాలి..**

రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని, భద్రాద్రి రాముల వారి సాక్షిగా అన్ని జిల్లాలతోపాటు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. "ప్రజలు ఆదరించడంతో ప్రజాపాలన వచ్చింది. మంచి ప్రభుత్వం ఉంటే చాలదు.. మంచోళ్లే సర్పంచులు కావాలి. వాళ్లయితేనే మంత్రులతో పనిచేయించుకోగలరు. గ్రామాల్లో రాజకీయ కక్షలు మాని పదేళ్లు మా ప్రభుత్వానికి అండగా నిలబడితే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలుపుతాం. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించే వారిని సర్పంచులుగా ఎన్నుకోండి" అని సీఎం రేవంత్ ప్రజలకు పిలుపునిచ్చారు.

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరిట ఏర్పాటుచేసిన ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సాధ్యమైనంత త్వరగా భవనాలు, మౌలిక వసతులను కల్పించి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. భూమిలో ఖనిజాల అన్వేషణకు మాత్రమే కాకుండా దేశానికి విజ్ఞానాన్ని అందించేందుకు ఈ యూనివర్సిటీ వేదిక కాబోతుందని పేర్కొన్నారు. అత్యున్నత విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయటం ద్వారా దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారుతుందన్నారు.

**'సీతారామ'తో రైతుల కల సాకారం: మంత్రి తుమ్మల**

సీతారామ ప్రాజెక్టును నిర్మించి ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల కల సాకారం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు వేల కోట్ల రూపాయలు కేటాయించారని తెలిపారు. కొత్తగూడెంలో విమానాశ్రయం, భద్రాచలానికి రైల్వేలైన్ నిర్మించటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో గుర్తింపు దక్కలేదు: మంత్రి పొంగులేటి**

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సేవలను గుర్తిస్తూ.. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి ఆయన పేరును కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితి పదేళ్ళు పాలించినా ఒక్క ప్రభుత్వ పథకానికీ ఆయన పేరు పెట్టలేదని చెప్పారు. ప్రజల మద్దతు, దీవెనలు ఉంటే అభివృద్ధి మరింత వేగమవుతుందన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మాలోత్ రాందాస్‌నాయక్, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, మట్టా రాగమయి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ వ్యాఖ్యల దుమారం.. ఏపీ ,తెలంగాణ మధ్య మాటల మంటలు

పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పకపోతే.. ఒక్క సినిమా కూడా ఆడదు. సినిమా ఆటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. క్షమాపణ చెప్పక పోతే.. ఒక్క థియేటర్ లో కూడా సినిమా విడుదల కాదు మీది' అని హె చ్చరించారు. 'చిరంజీవి సూపర్ స్టార్.. ఆయన మంచోడు.. కానీ, పవన్ కల్యాణ్కు రాజకీయ అనుభవం లేదు అనుకుంటా.. అందుకే అలా మాట్లాడుతున్నారు' అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

**మీరు గెలిచాకే దిష్టి: ఎంపీ చామల**

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కూడా అదే స్థాయిలో రియాక్టయ్యారు. పవన్ కళ్యాణ్ అవకాశవాది లాగా, అనాలోచిత ప్రకటనలు చేస్తున్నాడన్నారు. గోదావరి ఎప్పుడు కూడా తెలుగు ప్రజలను సమానంగానే చూసిందని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.. మాట్లాడుతూ.. కోనసీమ ప్రాంతానికి మీరు ఉప ముఖ్యమంత్రి అయ్యాకే.. మిమ్మల్ని గెలిపించినందుకే దిష్టితగిలిందని విమర్శించారు. అక్కడ ఉన్న సమస్యల పైన మాట్లాడాలని సూచించారు. తెలంగాణ వాళ్ల కండ్లవి దిష్టి కండ్లనడం సరికాదని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. తెలంగాణపై గౌరవం ఉంటే.. పవన్ వెంటనే క్షమాపణలు చెప్పాలని అన్నారు. లేని పక్షంలో తెలంగాణ శక్తులన్నీ ఒక్కటవుతాయని హెచ్చరించారు.

**తలతిక్క మాటలు మానుకోవాలి: వాకిటి**

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మంత్రి వాకిటి శ్రీమరి సీరియస్ అయ్యారు. తలతిక్క మాటలు మానుకోవాలని సూచించారు. తెలంగాణ వనరులు వాడుకుని ఈ స్థాయికి ఎదిగావు..మైలేజ్ పొందాలంటే పనితనం చూపించు కానీ,ఇలా కాదు అని సూచించారు ఇపుడు పవన్ ఇలా మాట్లాడటం సరికాదు. అన్నదమ్ముల్లా విడిపోయా కలిసుందాం అని అన్నారు.

**బీజేపీ, చంద్రబాబు స్పందించాలె: పొన్నం**

కోనసమీలో కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి తెలంగాణ వాళ్ల దిష్టి తగిలిందని పవన్ కళ్యాణ్ అనడం అవివేకమని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ వ్యాఖ్యల ్ని తెలంగాణ ప్రజలకు తీవ్ర అవమానకరమని మండిపడ్డారు. హుస్నాబాద్ లో మాట్లాడిన పొన్నం..పవన్ తన మాటలను వెనక్కి తీసుకోవాలని ..వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపైన మిత్రపక్షమైన బీజేపీ, చంద్రబాబు స్పందించాలని కోరారు.

**తరిమి కొడతాం: బల్మూరి**

పవన్ కల్యాణ్ గతంలో సినిమాలు ఆడడానికి తెలంగాణ అంటే ఇష్టం అని, ఇప్పుడు డిప్యూటీ సీఎం అవ్వగానే మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. తెలంగాణ ప్రజలకు పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పకపోతే ఇక్కడి యువత ఉరికించి కొట్టే పరిస్థితి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. పవన్ కల్యాణ్కు తెలంగాణపై అక్కసు ఉంటే హైదరాబాద్ వదిలి వెళ్ళిపోవాలని సూచించారు తెలంగాణ విషయంలో తన వైఖరి మార్చుకోకపోతే ఆయన సినిమాలు కూడా తెలంగాణలో ఆడవని హెచ్చరించారు. సినిమాల షూటింగ్లు చేసుకోవడానికి సినిమాలు నడిపించిపోవడానికి, వాళ్లు అభివృద్ధి చెందడానికి మాత్రమే తెలంగాణ అవసరం ఉంటుందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాంతమంటే ఎంత వివక్షనో ఇప్పుడు బయటపడిందని పవన్ కల్యాణ్ప భగ్గుమన్నారు.

**పవన్ ఏమన్నారంటే.?**

గోదావరి జిల్లాలను అన్నపూర్ణ అంటారు... రాష్ట్రం విడిపోవడానికి కారణం గోదావరి జిల్లాల పచ్చదనమే..ఆ శాపం తగిలేసినట్టుంది..గోదావరి జిల్లాలు మొత్తం కొబ్బరి చెట్లతోటి ఉంటాయి.. తెలంగాణ నాయకులంతా పచ్చదనంతో కోనసీమ బాగుంటది అంటరు.. పచ్చదనంతో ఆనందంగా ఉంటారు మీరంతా అంటారు.. ఇవాళ కొబ్బరి చెట్ల మొండేలు కూడా లేవు.. అంత దిష్టితగిలింది. కోన సీమకు..నరదృష్టికి నల్లరాయి అయినా పగిలిపోతుందంటారు.. అలాంటిది.. కోనసీమ పచ్చదనం.. ఎంత మంది దిష్టి తగలిందో.. ఇవాళ మొండేలతో కొబ్బరి చెట్లు ఉన్నాయంటే.. దీనిని కరెక్ట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది.. సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది

# నేడు ప్రధానితో సీఎం భేటీ

- **మొదటి పేజి తరువాయి**

కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. ఆయనవెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీలు ఉన్నారు.

**వివిధ రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించే బాధ్యతలు మంత్రులకు...**

సమిట్‌కు వివిధ రాష్ట్రాల సీఎంలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఆ బాధ్యతలను రాష్ట్ర మంత్రులకు అప్పగించారు. ఈ నెల 4న మంత్రులు ఆయా రాష్ట్రాలకు వెళ్లి ఆహ్వాన పత్రాలు అందించనున్నారు. దిల్లీ సీఎంతో పాటు కేంద్ర మంత్రులు, గవర్నర్లకు రాష్ట్ర ఎంపీలు ఆహ్వాన పత్రాలు అందిస్తారు.

**ఆహ్వాన పత్రాలు అందించే మంత్రులు...**

జమ్మూ కశ్మీర్, గుజరాత్– ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
పంజాబ్, హరియాణా– దామోదర్ రాజనర్సింహ
ఆంధ్రప్రదేశ్– కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
కర్ణాటక, తమిళనాడు– శ్రీధర్‌బాబు
ఉత్తర్‌ప్రదేశ్ – పొంగులేటి శ్రీనివాసరెడ్డి
రాజస్థాన్– పొన్నం ప్రభాకర్
ఛత్తీస్‌గఢ్– కొండా సురేఖ
పశ్చిమ బెంగాల్– సీతక్క
మధ్యప్రదేశ్– తుమ్మల నాగేశ్వరరావు
అస్సాం– జూపల్లి కృష్ణారావు బిహార్– వివేక్
మహారాష్ట్ర– అజారుద్దీన్
ఒడిశా– వాకిటి శ్రీహరి
హిమాచల్‌ప్రదేశ్– అడ్లూరి లక్ష్మణ్ కుమార్

# సిద్ధరామయ్యతో కలిసి సరదాగా బ్రేక్ ఫాస్ట్ చేశాను

- **మొదటి పేజి తరువాయి**

మీ పార్టీలో ఐక్యత ఉంటుందా" అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, డీకే శివకుమార్ ఈ విధంగా సమాధానమిచ్చారు. బ్రేక్‌ఫాస్ట్ అనంతరం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విలేకరులతో మాట్లాడారు.తమ ఎమ్మెల్యేలందరూ ఐక్యంగానే ఉన్నారని, ప్రతిపక్షాలను ఐక్యంగా ఎదుర్కొంటామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా స్పష్టం చేశారు. తమ మధ్య ఐక్యత ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. తాను, శివకుమార్ కలిసి ముందుకు సాగుతున్నామని, కలిసే ప్రభుత్వాన్ని నడుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

సిద్ధరామయ్యతో కలిసి సరదాగా బ్రేక్‌ఫాస్ట్ చేశానని, అదే సమయంలో ఢిల్లీకి వెళ్లే అంశంపై తమ మధ్య చర్చ జరిగిందని డీకేశివకుమార్ వెల్లడించారు. పార్టీ అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించినట్లు చెప్పారు. డిసెంబర్ 8న ఢిల్లీకి వెళ్లి అదే రోజు తిరిగి రావాలని దాదాపు నిర్ణయించుకున్నామని అన్నారు. పార్టీ ఎంపీలకు బాధ్యతలు కూడా అప్పగించవలసి ఉందని అన్నారు.

కావేరీ జలాలపై తీర్పు, రాష్ట్రానికి నిధులు సహా వివిధ పెండింగ్ పనులకు సంబంధించి ఎంపీలకు బాధ్యతలు అప్పగిస్తామని వెల్లడించారు. కొన్ని అంశాలపై ప్రతిపక్ష నాయకులను కూడా ఢిల్లీకి తీసుకు వెళ్లే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఢిల్లీకి వెళ్లిన సమయంలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీలను కలుస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, వారు మొదట తమని ఆహ్వానించాల్సి ఉందని వ్యాఖ్యానించారు.

సిద్ధరామయ్యను మొదట తాను బ్రేక్‌ఫాస్ట్‌కు ఆహ్వానించానని, ప్రతిగా ఆయన కూడా తనను ఆహ్వానించడంతో ఆయన ఇంటికి వెళ్లానని చెప్పారు. ఇప్పుడు తన ఇంటికి బ్రేక్‌ఫాస్ట్ కోసం వచ్చాడని వెల్లడించారు. సిద్ధరామయ్య కోసం మైసూరు తరహా వంటకాలు సిద్ధం చేశామని అన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మధ్యలో జోక్యం చేసుకుని, శివకుమార్ భార్య మైసూరుకు చెందినవారేనని గుర్తు చేశారు.

బ్రేక్‌ఫాస్ట్ సమయంలో రాజకీయాలు కూడా చర్చించామని, నాలుగు ఎమ్మెల్సీలకు సంబంధించి ప్రకటన చేయాల్సి ఉందని అన్నారు. ఈ అంశానికి సంబంధించి పార్టీ కర్ణాటక రాష్ట్ర ఇన్‌ఛార్జ్ రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలాతో మాట్లాడామని, ఒక సీటు విషయంలో కొంత భిన్నాభిప్రాయాలు ఉన్నాయని చెప్పారు. అధిష్ఠానానికి జాబితాను పంపించినట్లు చెప్పారు. అసెంబ్లీ సమావేశంలో ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే వ్యూహాలపై కూడా చర్చించామని అన్నారు. ప్రతిపక్షం లేవనెత్తే ప్రతి అంశానికి సమాధానం చెబుతామని అన్నారు.

## రాజ్ భవన్ కాదు.. ఇక నుంచి లోక్ భవన్

- **మొదటి పేజి తరువాయి**

అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది.వలసవాద వాసనలను తుడిచిపెట్టే ఉద్దేశంలో భాగంగా, రాజ్‌భవన్, రాజ్‌నివాస్‌ల పేర్లను లోక్‌భవన్, లోక్‌నివాస్‌లుగా మార్చే అంశాన్ని పరిశీలించాలని గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లకు సూచిస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ లేఖ రాసింది. అందుకు అనుగుణంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు, గుజరాత్, అసోం, కేరళ, త్రిపుర, ఒడిశా తదితర రాష్ట్రాలు ఉత్తర్వులు జారీ చేశాయి.

## హిల్ట్ పాలసీపై భారత రాష్ట్ర సమితి నిజనిర్ధారణ బృందాలు

- **మొదటి పేజి తరువాయి**

కూడిన ఎనిమిది నిజనిర్ధారణ బృందాలను కేటీఆర్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ఓ ప్రకటనలో వెల్లడించింది. పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి... క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశం చేసినట్లు పార్టీ తెలిపింది. "పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన కోసం గత ప్రభుత్వాలు అతి తక్కువ ధరకు కేటాయించిన భూములను... ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, సబ్–రిజిస్ట్రార్ ఆఫీస్ (ఎస్.ఆర్.ఒ.) రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోంది. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం శ్మశానవాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం... రూ.వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోంది. భారత రాష్ట్ర సమితి నిజనిర్ధారణ బృందాలు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామికవాడల్లో 3, 4 తేదీల్లో పర్యటిస్తాయి. స్థానిక నాయకులను, ప్రజలను కలిసి... వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని వివరిస్తాయి" అని కేటీఆర్ పేర్కొన్నారు.

**క్లస్టర్ల వారీగా పారిశ్రామికవాడల్లో పర్యటనలు**

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, శాసనసభ మాజీ స్పీకర్ మధుసూదనాచారిల నేతృత్వంలో ఎనిమిది బృందాలు క్లస్టర్ల వారీగా పర్యటించనున్నాయి. నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి, మౌలాలి, కుషాయిగూడ, జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో, సనత్‌నగర్, బాలానగర్, మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కు, కాటేదాన్, హయత్‌నగర్, బారాదరి పారిశ్రామికవాడల్లో ఈ బృందాలు పర్యటిస్తాయని భారత రాష్ట్ర సమితి తెలిపింది.

## త్వరలో ప్రపంచ యుద్ధం వస్తుంది..!

- **మొదటి పేజి తరువాయి**

ప్రపంచ పాలన..అణు నిరోధకత ప్రభావంపై ఓయూజర్ పోస్ట్‌కు టెస్లా %జజూ% సమాధానం ఇస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎలాన్ మస్క్ వ్యాఖ్యలకు నెటిజన్లు షాక్ అయ్యారు. ప్రపంచ కుబేరుడు, టెక్ దిగ్గజం, ట్రంప్ టీంట్ కీరోల్ పోషించిన వ్యక్తి ఎలాన్ మస్క్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో నిజంగానే ప్రపంచ యుద్ధం వస్తుందా అని గందరగోళంలో పడ్డారు. ఇది నిజమేనా అని ఎలాన్ మస్క్ %ూ×% ఫ్లాట్ ఫాం %+తీశీౖ% లో వెతకడం ప్రారంభించారు.నెటిజన్ల ప్రశ్నలకు %+తీశీౖ% స్పందిస్తూ.. అయితే ఎలాన్ మస్క్ తన పోస్టులో ఎలాంటి వివరణ పెట్టలేదని సమాధానం ఇచ్చింది. అయితే గతంలో దీనికి సంబంధించి కొన్ని సాక్ష్యాలను చూపించారు ఎలాన్ మస్క్..వలసలు, ఉనికిని చాటుకొని రాజకీయాలు, యూరప్ , యూకే లలో అంతర్యుద్ధాలు, తైవాన్ పై అమెరికా , చైనా సంఘర్షణలు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వంటివి మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీసే అవకాశం ఉందని గతంలోనే ఎలాన్ మస్క్ హైలైట్ చేశారని గ్రోక్ తెలిపింది.

## ఫుడ్ పాయిజన్.. 15 మంది విద్యార్థులకు అస్వస్థత.. ఒకరి పరిస్థితి విషమం

కృష్ణవేణి చౌక్: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

## పవన్ కల్యాణ్ పై తెలంగాణ నేతల ఆగ్రహం... స్పందించిన జనసేన పార్టీ

**పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దని విజ్ఞప్తి**
**రాజోలులో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ నేతల ఆగ్రహం**
**సుహృద్భావ వాతావరణం నెలకొన్న తరుణంలో ఇలాంటి మాటలు వద్దన్న జనసేన**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించవద్దని జనసేన పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సమయంలో రైతులతో ముచ్చటిస్తూ చెప్పిన మాటలను వక్రీకరిస్తున్నారని ఆ ప్రకటనలో జనసేన పేర్కొంది. ఇరు రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొన్న తరుణంలో ఇలా మాటలను వక్రీకరించవద్దని విజ్ఞప్తి చేసింది. ఇటీవల రాజోలు నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లనే కొబ్బరితోటలు ఎండిపోయాయని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని తెలంగాణ నాయకుల నుంచి డిమాండ్లు వినిపించాయి. ఈ క్రమంలో జనసేన నుంచి ఈ ప్రకటన వెలువడింది.

# అక్రమ అరెస్టులు కాదు 6 గ్యారంటీలు అమలు చేయండి

● ల,హ,పో,స నాయకుడు లాకావత్ నాగేశ్వరరావు




సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండల లోసీఎం రేవంత్ రెడ్డి కొత్తగూడెం పర్యటన సందర్భంగా %హానూహా% లకావత్ నాగేశ్వరరావు నాయకుల అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం
ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక లంబాడా హక్కుల పోరాట సమితి వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ నాయకులు ఎక్కడ ప్రశ్నిస్తారని ముందస్తు అరెస్టులను చేస్తున్నారు :వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ లకావత్ నాగేశ్వరావు
ప్రజా పాలన అంటే ఇదేనా, ప్రతిపక్షాల గొంతు నొక్కడం మే నా దీన్ని మేము వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ లంబాడి హక్కుల పోరాట సమితి తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం :రోజు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కొత్తగూడెం పర్యటన సందర్భంగా జూలూరుపాడు పోలీస్ స్టేషన్ %హానా% మరియు సిబ్బంది మా ఇంటికి వచ్చి నన్ను అక్రమంగా అరెస్టు చేసినారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల వాగ్దానాలను నెరవేర్చలేదని దాన్ని ఎక్కడ ప్రశ్నిస్తామని భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు, కార్యకర్తలను అక్రమ అరెస్టు చేస్తుందని వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ %హానూహా%లకావత్ నాగేశ్వరరావు తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాను అక్రమ అరెస్టులతో గిరిజన హక్కుల గొంతు నొక్కలేరని తెలియజేస్తున్న

# జూలూరుపాడు మండలంలో మెరిసిన ఆణిముత్యం కల్తీ అశోక్



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాతిరాం నాయక్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామ పంచాయతీ పరిధిలో గిరిజన గ్రామం వీరభద్రపురం లో ఆదివాసీ బిడ్డ కల్తీ అశోక్అథ్లెటిక్స్ లో 8సార్లు నేషనల్స్ లో ఆడి పదుల సంఖ్యలో మెడల్స్ సాధించి,తన ప్రతిభని ఇంకా ముందుకు సాగించి, గొప్పగా రాణించాలని
దుద్దుకూరి సుమంత్లి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరావు గారి కల్తీ అశోక్ ని సన్మానించారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ అశోక్ ప్రతిభని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్లి సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సహకారం అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిదంగా అశోక్ కి కొంత ఆర్థిక సహాయం చేసారు.ఈ కార్యక్రమం లో జవ్వాది వీరయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్,భూక్యా నర్సింహారావు,హలవత్ భద్రు, బాధవత్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకుడుదుద్దుకూరి సుమంత్ ని కలిసిన వీరభద్రపురం వాసులు



సీకే న్యూస్ వైరా నియోజకవర్గం ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండల వీరభద్రపురం గ్రామ ప్రజలు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో గుండెపుడి గ్రామ పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతు తెలుపుతామని చెప్పి మా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ రాబోయే కాలంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్లి సహకారంతో గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరావు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సేమ్ రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :బిఆర్ఎస్ పార్టీఎమ్మెల్సీ తాతా మధు సిఫార్సు మేరకు సీఎం రిలీఫ్ పండు చెక్కును నాగిలిగొండ గ్రామానికి చెందిన గుమ్మ మల్లేశ్వరి 24500 రూపాయలు చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామ ప్రజలు తనను ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని మండల పరిధిలో కంచనపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రేసు బుచ్చిరెడ్డి రెడ్ల రేపాక గ్రామపంచాయతీ దగ్గర నామినేషన్ దాఖలు చేసినారు ఆయనతోపాటు వార్డు నెంబర్లు కూడా నామినేషన్ వేసినారు మీడియాతో సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పైన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసి చూపిస్తామని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ఎన్నికలపై గిరిజనేతరుల కుట్ర



● హైకోర్టు ఇంటిరియం ఆర్డర్
● ఐదవ షెడ్యూల్ హక్కులకు విరుద్ధం
● ఏజెన్సీ రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు అవసరం: కాలం నరసింహారావు.

జూలూరుపాడు డిసెంబర్ 2 సీకే న్యూస్ :ఏజెన్సీ రిజర్వేషన్ ప్రకారమే జూలూరుపాడు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని జే ఏ వై ఎస్ జై ఆదివాసి యువత శక్తి మండల అధ్యక్షులు కాలం నరసింహారావు డిమాండ్ చేశారు , రాజకీయ లబ్ధికోసం గిరిజన గ్రామ పంచాయతీలపై గిరిజనేతర్ల కుట్రాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. 1950 నుండి భారత రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం జూలూరుపాడు గ్రామపంచాయతీ తో పాటు మండలంలోని మిగతా గ్రామపంచాయతీ అన్నిటిని కలిపి షెడ్యూల్డు ప్రాంతంగా గుర్తించబడిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన ఇతర రిజర్వేషన్ అర్హతను భారత రాజ్యాంగం కల్పించదని తెలిపారు. కానీ గిరిజనేతరులు తమ రాజకీయ లబ్ధికోసం జూలూరుపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల అపుటకు తప్పుడు సమాచారంతో తెలంగాణ హైకోర్టు నుండి ఇంటీరియం ఆర్డర్ తేవటం బాధాకరమని అన్నారు .ఇది ముమ్మాటికి గిరిజనుల హక్కులను కాలరాసే కుట్రగా ఈ ప్రాంత గిరిజనులు అంతా చూడవలసిన అవసరం ఉందన్నారు ,ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు కల్పించిన హక్కులను చట్టాలను కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి మరియు న్యాయశాఖకు ఉందని, కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని తెలంగాణ హైకోర్టు నందు కౌంటర్ దాఖలు చేసి జూలూరుపాడు సర్పంచ్ ఎన్నికలు గిరిజన అభ్యర్థులతో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వాడే నరసింహారావు , ఉపాధ్యక్షుల ముక్తి రమేష్, ఈసం రాము గడిగ లెనిన్, ముక్తి వెంకటేశ్వర్లు, ఈసం బుచ్చిరాములు ,జారె సాయి, పద్దం సుగుణ, జార కృష్ణవేణి తాటి ఇందిరా తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ కేంద్రాల ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ ను పరిశీలించిన జిల్లా సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 02,గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి మంగళవారం ముల్కలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలా లలోని పలువురు నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. సంబంధిత మండలాల్లో నామినేషన్ల స్వీకరణ పద్ధతి, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వంటి అంశాలను ఖచ్చితంగా పరిశీలించిన పరిశీలకుడు, అభ్యర్థులు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిష్పక్షపాత వాతావరణంలో నామినేషన్ కార్యక్రమాలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ముల్కలపల్లి మండలం పరిధిలోని సీతారాంపురం, ముల్కలపల్లి, జగన్నాథపురం గ్రామ పంచాయతీ లను, అలాగే అన్నపురెడ్డి పల్లి మండలంలోని అన్నపురెడ్డిపల్లి, నరసాపురం, పెద్దిరెడ్డిగూడం గ్రామ పంచాయతీలను సందర్శించి నామినేషన్ కేంద్రాల్లో జరుగుతున్న పనితీరును సమీక్షించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.
ఈ పరిశీలనలో సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామ ప్రజలు తనను ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు మండల పరిధిలో టేకుల సోమారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పడమటి మమతారెడ్డి టేకుల సోమారం గ్రామపంచాయతీ దగ్గర నామినేషన్ దాఖలు చేసినారు ఆమెతోపాటు వార్డు నెంబర్లు కూడా నామినేషన్ వేసినారు మీడియాతో సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పైన మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి సమక్షంలో గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చేగుంటలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన, జిల్లా అబ్జర్వర్ భారాతి లక్పతి నాయక్

డిసెంబర్ 02 ( సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండల్ కార్యాలయంలో మంగళవారం నాడు చేగుంట ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకు భారతి లక్పతి నాయక్ పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలింగ్ సమయం దగ్గర పడుతున్నందున
పోలింగ్ కేంద్రాలకు మార్కింగ్ వెంటనే చేపట్టాలని అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు అనంతరం చేగుంట మండలం లో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు
ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి, డి.ఎస్.పి నరేందర్ గౌడ్, తాసిల్దార్లు శివ ప్రసాద్, శ్రీకాంత్, ఎంపీడీవో చిన్న రెడ్డి, ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, విజయకుమార్, పోలీస్ సిబ్బంది పోలీస్ సిబ్బంది, రెవెన్యూ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు,



# భద్రాచలం సమగ్ర అభివృద్ధి కూటమి అభ్యర్థులతోనే సాధ్యం.

: జిడిపి కన్వీనర్ గుండు శరత్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 02,భద్రాచలం గ్రామ పంచాయతీ సర్వతో ముఖ అభివృద్ధి చెందాలన్నా, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పరిసరాలు అభివృద్ధి చెందాలన్న కేవలం బి ఆర్ ఎస్, సిపిఎం,జిడిపి అభ్యర్థుల గెలుపు ద్వారా మాత్రమే సాధ్యమని జిడిపి కన్వీనర్ గుండు శరత్ అన్నారు. మంగళవారం భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీ,జగదీష్ కాలనీ ముత్యాలమ్మ గుడి కాలనీలో కూటమి జిడిపి17వ వార్డు అభ్యర్థి కణితి రాధ విజయ%శీ% కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిడిపి కన్వీనర్ గుండు శరత్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న పార్టీలను గెలిపించాలని పిలుపునిచ్చారు గ్రామపంచాయతీ సర్పంచ్ గా మానే రామకృష్ణ ను,17 వార్డ్ అభ్యర్థిగా కణితి రాదను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జిడిపి నాయకులు కొరస చిన్న బాబు ,మిడియం నాగమణి, అన్ను,బాల కుమార్, రవి,సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాక గ్రామ ప్రజలు తనను ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు మండల పరిధిలో మొగిలి పాక గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జాడిగే బిక్షపతి వెల్వర్తి గ్రామపంచాయతీ దగ్గర నామినేషన్ దాఖలు చేసినారు ఆయనతోపాటు వార్డు నెంబర్లు 8 కూడా నామినేషన్ వేసినారు మీడియాతో సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పైన మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి సమక్షంలో మండల నాయకులు మచ్చగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ శాఖ సారధ్యంలో గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రెడ్ల రేపాక గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దేశ బోయిన బాలస్వామి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 2.వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసం హైదరాబాదులో రెడ్ల రేపాక సర్పంచ్ అభ్యర్థిగా దేశ బోయిన బాలస్వామి యాదవ్ ప్రకటించారు ఈరోజు బాలస్వామి యాదవ్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు.
ఈ సందర్భంగా బాలస్వామి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ప్రకటించిన ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ నన్ను గ్రామ సర్పంచిగా గెలిపించగలరని కోరడం జరిగింది

# ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అభివృద్ధితో తెలంగాణ  అగ్రగామిగా ఎదుగుదల..





- సీఎం రేవంత్ రెడ్డి.
- పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్ఫూర్తితో పని చేస్తున్నాం.
- సీతారామ ఎత్తిపోతల పథకం పెండింగ్ పనులు పూర్తి చేస్తాం.
- డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.
- ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అభివృద్ధితో  తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఎదుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 02,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డిల తో కలిసి పర్యటించారు.  జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు.

కొత్తగూడెంలో నెలకొల్పిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూలి ప్రజల మద్దతుకు ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

గతంలో కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కోసం వందల ఎకరాల భూమి రైతులు ఇస్తే స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి ఉపాధి లభించడంతో మొట్టమొదటిసారి తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడింది పాల్వంచ ప్రాంతం లోనని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ఈ ప్రాంతం అందించిందని అన్నారు.  60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు ఈ విశ్వ విద్యాలయానికి పెట్టుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం అభివృద్ధి చెందడానికి ఎడ్యుకేషన్, ఇరిగేషన్ పాలసీ అమలు చేశారని, ప్రస్తుతం దేశంలో ఉన్న గొప్ప విశ్వ విద్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆనాటి ప్రధానమంత్రి నెహ్రూ ప్రారంభించినవి అని అన్నారు.

బాక్రా నంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకు, శ్రీశైలం నుంచి శ్రీరామ్ సాగర్ వరకు నీటి పారుదల ప్రాజెక్టులను జవహర్ లాల్ నెహ్రూ నిర్మించారని తెలిపారు. దేశం మొదటి ప్రధాని స్ఫూర్తితో ఎడ్యుకేషన్, ఇరిగేషన్ తెలంగాణను దేశ పటం మీద మొదటి స్థానంలో నిలుపుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను గుర్తించి వాటి మీద పరిశోధనలు జరగాలని ఎర్త్ యూనివర్సిటీ కొత్తగూడెంలో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కొత్తగూడెం కు వైద్య కళాశాల, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం వంటి గొప్ప విద్యాలయాలను ఖమ్మం జిల్లాకు అందించాలని లక్ష్యంతో ముందుకు పోతున్నామని అన్నారు.

గోదావరి, కృష్ణ జలాలు ఖమ్మం జిల్లాకు వస్తాయని, ఇక్కడ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల పొలాలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు పెండింగ్ ఉన్న మిగిలిన అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్ర పాలనకు ఆయువు పట్టు ఖమ్మం జిల్లాలో ఉందని, ఇక్కడ మంత్రులు అనుకుంటే సాధించలేనిది ఏమీ ఉండదని అన్నారు.

ప్రజలకు రేషన్ కార్డు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలు ఇటువంటి అనేక కార్యక్రమాలను ఖమ్మం జిల్లా నుంచి ప్రారంభించామని అన్నారు. భద్రాద్రి శ్రీ రామ చంద్రుని సాక్షిగా ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు.

ప్రజలు వేసిన ఓటు ఫలితంగా రెండు సంవత్సరాల కాలంలో మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలలో మంచి అభ్యర్థులను, పని చేయగలిగే వారిని ఎన్నుకోవాలని, డబ్బులకు మద్యం బాటిళ్లకు, ప్రలోభాలకు లొంగవద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు.

డిసెంబర్ 8, 9 తేదీలలో జరిగే తెలంగాణ విజయోత్సవాలు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన మంత్రులను ఆహ్వానించేందుకు ఢిల్లీ వెళుతున్నానని, మరోసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వస్తానని, ఇక్కడ ప్రజలు అందించే ప్రేమ పూర్వకమైన స్వాగతం తనకు చాలా ఉత్సాహాన్ని ఇస్తుందని సీఎం తెలిపారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ  దేశంలో ఎక్కడా లేని విధంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేస్తుందని, భూమి పరిసరాలు, భూమి లోపల ఉన్న ఖనిజాల గురించి విశ్వవిద్యాలయంలో పరిశోధనలు జరుగుతాయని, ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విద్యాలయం లకు నేడు తొలి అడుగు వేసామని అన్నారు. దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి అవసరమైన వసతులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ   దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశంలో వినూత్న విశ్వవిద్యాలయాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కేటాయించి నందుకు ప్రజల తరఫున సీఎంకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం జిల్లాకు గోదావరి జలాలు, విద్యుత్ కేంద్రం రావాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు అదనంగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం కు విమానాశ్రయం ఏర్పాటు చేయాలని అన్నారు.

రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ  తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.  ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని, ప్రజలు పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి తమ ఆశీర్వాదాలు అందించాలని అన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూలి కొత్తగూడెం నియోజకవర్గం పై ప్రత్యేకమైన ప్రేమతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న, ఎర్త్ యూనివర్సిటీని ఈ ప్రాంతానికి ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, 800 మెగా వాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఇటీవల క్యాబినెట్ ఆమోదం లభించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విద్యా చందన, వేణుగోపాల్, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్,  మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు,  తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ఆర్డీఓ మధు, ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## మీ బిడ్డగా ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

- బిజెపి సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా తండ మంజుల నరసింహ గౌడ్





**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య సారధ్యంతో పల్లెర్ల గ్రామ బిజెపి సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తండ మంజుల నర్సింహా గౌడ్ పల్లెర్ల గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు ఎస్కే రహీం సోలిపురం ప్రతాపరెడ్డి గారిని ఓటు అడుగుతున్నా అభ్యర్థి రాబోయే గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాట ఇస్తూ గ్రామంలో ప్రతి సమస్యలకు ముందుండి తమ వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు యువజన నాయకులు పొడుగు వెంకటేశం ఏలూరి సుదర్శన్, లోడి మణికాంత్ ,గుణవేణి నవీను, వస్తుప్పల ఎల్లయ్య ,పొడుగు భార్గవి లోడి రాజు గౌడ్, సంఘ పాక రజిత, వంగపల్లి మచ్చ గిరి ,సంఘపాక రాజు, లోడి నరసింహ ,పొడుగు సత్యనారాయణ ,లోడి నరేష్ ,లోడి మల్లేష్ ,దండు సతీష్ ,దుర్గయ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడుగ్రామపంచాయతీ ఎన్నికలపై గిరిజనేతరుల కుట్ర



- హైకోర్టు ఇంటిరియం ఆర్డర్ పైగిరిజనులు ఘూష
- ఐదవ షెడ్యూల్ హక్కులకు విరుద్ధం
- ఏజెన్సీ రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు అవసరం:
- ఆదివాసి నాయకుడు కాలం నరసింహారావు.

**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు మండలం ఏజెన్సీ రిజర్వేషన్ ప్రకారమే జూలూరుపాడు
గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని జే ఏ వై ఎస్ జై ఆదివాసి యువత శక్తి మండల అధ్యక్షులు కాలం నరసింహారావు డిమాండ్ చేశారు , రాజకీయ లబ్ధికోసం గిరిజన గ్రామ పంచాయతీలపై గిరిజనేతర్ల కుట్రాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. 1950 నుండి భారత రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం జూలూరుపాడు గ్రామపంచాయతీ తో పాటు మండలంలోని మిగతా గ్రామపంచాయతీ అన్నిటిని కలిపి షెడ్యూలు ప్రాంతంగా గుర్తించబడిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన ఇతర రిజర్వేషన్ అర్హతను భారత రాజ్యాంగం కల్పించదని తెలిపారు. కానీ గిరిజనేతరులు తమ రాజకీయ లబ్ధికోసం జూలూరుపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ఆపుటకు తప్పుడు సమాచారంతో తెలంగాణ హైకోర్టు నుండి ఇంటీరియం ఆర్డర్ తేవటం బాధాకరమని అన్నారు .ఇది ముమ్మాటికి గిరిజనుల హక్కులను కాలరాసే కుట్రగా ఈ ప్రాంత గిరిజనులు అంతా చూడవలసిన అవసరం ఉందన్నారు ,ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు కల్పించిన హక్కులను చట్టాలను కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి మరియు న్యాయశాఖకు ఉందని, కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని తెలంగాణ హైకోర్టు నందు కౌంటర్ దాఖలు  చేసి జూలూరుపాడు సర్పంచ్ ఎన్నికలు గిరిజన అభ్యర్థులతో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వాడే నరసింహారావు , ఉపాధ్యక్షుల ముక్తి రమేష్, ఈసం రాము గడిగ లెనిన్, ముక్తి వెంకటేశ్వర్లు, ఈసం బుచ్చిరాములు ,జారే సాయి, పద్దం సుగుణ, జార కృష్ణవేణి తాటి ఇందిరా తదితరులు పాల్గొన్నారు

## రూ.50 వేలకు మించి నగదు తీసుకువెళ్తున్నారా?

- అయితే మీ డబ్బులు సీజ్
- తహసిల్దార్ గోపాల కృష్ణ..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పినపాక  ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 02,**స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉందని ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు నగదుతో ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో సరైన పత్రాలు వెంట తీసుకువెళ్లకుంటే ఇబ్బంది పడే అవకాశం ఉందని తహసిల్దార్ గోపాల కృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడారు. కోడ్ అమలులో ఉన్న విషయం చాలా మందికి తెలియక సాధారణ పరిస్థితుల మాదిరిగా నగదుతో ప్రయాణం చేస్తే అధికారులు పట్టుకుని సీజ్ చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. పక్కా ఆధారాలతోనే 50 వేలకు మించి నగదును తీసుకువెళ్లాలని సూచించారు. తనిఖీ కేంద్రాల వద్ద సరైన ఆధారాలు చూపించక పోతే ఆ నగదును సీజ్ చేస్తామని తెలిపారు.ద

## మూడో వార్డు నెంబర్ అభ్యర్థిగా కాసుల శ్రీకాంత్ గౌడ్ నామినేషన్ దాఖలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 2.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామపంచాయతీ మూడవ వార్డు అభ్యర్థిగా కాసుల శ్రీకాంత్ గౌడ్ నామినేషన్ వర్కుడు పెల్లి గ్రామపంచాయతీ లో దరఖాస్తు చేసినారు సంఘం గ్రామ మూడో వార్డు ప్రజలు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మూడో వార్డు కాలనీ సమస్యలు తీరుస్తానని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కీసరి రామిరెడ్డి కాసుల కృష్ణ వరికుప్పల మల్లేశం నాగరాజు తాడూరు లింగస్వామి పాల్గొన్నారు

## ప్రభుత్వ విద్యార్థులకు ఉపకార వేతనాలు  ఇవ్వడం, సంతోషకరం, మెదక్ జిల్లా విద్యాధికారి, విజయ



**డిసెంబర్ 02 (సీ కే న్యూస్) చేగుంట:** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల  చందాయిపేటలో చావలి లక్ష్మి సుబ్రహ్మణ్యం ఫౌండేషన్ వారు అందించిన ఉపకార వేతనాలను మెదక్ జిల్లా విద్యాధికారి  కె. విజయలక్ష్మి  చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు  అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  గణిత శాస్త్ర  ఉపాధ్యాయుడు శ్రీనివాస్ సహకారంతో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు(51విద్యార్థులు) లభించిన ?43,350/ రూపాయలను చెక్కుల రూపంలో అందజేయడం ,విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం చాలా అభినందనీయమని, విద్యార్థులు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, పదవ తరగతిలో కూడా మంచి మార్కులు సాధించాలని వారు అన్నారు.  ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విఠల్ రెడ్డి, కాంప్లెక్స్  ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి , జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్,నర్సింలు, సలీం,వీణ,రాములు, గిరిధర్,స్వప్న, శ్రీనివాస్,బంగారయ్య,సౌజన్య, దామోదర్,యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,పాల్గొన్నారు.

## చేగుంట 14వ వార్డుకి నామినేషన్ ఆదరించండి అభివృద్ధి చేస్తా సిలువేరు ప్రకాష్




**డిసెంబర్ 02 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట పట్టణ కేంద్రంలో గల 14వ వార్డు నుండి సిలువేరు ప్రకాష్ నామినేషన్ దాఖలు చేశారు. వారు మాట్లాడుతూ 14వ వార్డు గత 15 సంవత్సరాల నుంచి నిరసిలించి పోవడంతో, 15 సంవత్సరాల నుంచి అభివృద్ధి సిసి రోడ్లు మురికి కారువలు లేకపోవడంతో 14వ వార్డు ప్రజల ఏదైనా తో, ఈసారి 14వ వార్డును అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అన్నారు. 14 వ వార్డులోని ఓటర్లు అందరూ అధిక మెజారిటీతో నన్ను  గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెల్ల నవీన్, గడ్డమీద దేవేందర్, మ్యాకల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండలంలో ఏకగ్రీవాల జోరు




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలంలో ఈ సారి రాజకీయ వాతావరణం కొత్త దిశగా సాగుతోంది.
మొట్టమొదటిసారిగా ఏకగ్రీవాల వైపు నాయకులు, మొగ్గు చూపుతున్నారు.
మండలంలో అధికార పార్టీ హవా స్పష్టంగా కనిపిస్తోంది.
గ్రామాలు ఒక్కొక్కటిగా ఏకగ్రీవ నిర్ణయాల వైపు అడుగులు వేస్తున్నాయి.
అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థుల కు భారీగా ప్రజల ఆదరణ.
అభివృద్ధి-సంక్షేమాల పట్ల ప్రజల కు ఉన్న నమ్మకం ఏకగ్రీవాలకు మార్గం సుగమం చేస్తోంది.
సమగ్ర అభివృద్ధి – సామూహిక నిర్ణయం”

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని మల్లు ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన నూతన రేపల్లెవాడ సర్పంచ్ మడుపల్లి అంబిక



సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి: చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామపంచాయతీ సర్పంచిగా..జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్. కుమారుడు రాంప్రసాద్. సతీమణి మడిపల్లి అంబికాను ఏకగ్రీవంగా గ్రామ ప్రజలు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా.. మల్లు నందిని ని కలిసి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు
ఈ సందర్భంగా..మల్లు నందిని మాట్లాడుతూ యువ నాయకులు ప్రజాసేవలోకి రావడం చాలా అదృష్టమని తెలిపారు. రేపల్లెవాడిలోని ప్రతి సమస్యను తీర్చే విధంగా మల్లు భట్టి విక్రమార్క సహకారంతో...రేపల్లె వాడను అభివృద్ధి పరిచే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని, అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో... జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాలో ఉద్యమకారుడా చలో ఎల్బీనగర్ చౌరస్తా.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 2.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.
ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపు తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ఉద్యమకారులంతా శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్ర ను అలకాపురి చౌరస్తా నుండి ఎల్బీనగర్ చౌరస్తాలోని శ్రీకాంతాచారి విగ్రహం వరకు పాదయాత్రను నిర్వహిస్తారని ఈ పాదయాత్రలో అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు పాల్గొని శ్రీకాంతాచారి కి నివాళులర్పించి ఈ వర్ధంతిని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారని తొలి దశ మలిదశ ఉద్యమకారులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఇకనైనా ఈ ప్రభుత్వం గ్రహించి ఉద్యమకారుల గూర్చి చర్చించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనియెడల తిరుగుబాటు తప్పదని ఉద్యమకారులకు ఉద్యమాలు చేయడం వెన్నతో పెట్టిన విద్యని ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

# గ్రామ పాలన అధికారుల మండల కమిటీ ఎన్నిక......

సి కె న్యూస్, చింతకాని ప్రతినిధి :చింతకాని మండల కేంద్రంలో తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ పాలన అధికారుల మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది
అధ్యక్షులు గా మల్లెంపాటి వెంకటేశ్వర్లు,
ఉప అధ్యక్షులు గా షేక్. ఉద్దండు ,ప్రధాన కార్యదర్శి గా %u ఎ% నారాయణ ,సహాయ కార్యదర్శి గా కోయ లక్ష్మి ప్రసన్న,సహాయ కార్యదర్శి గా కూరపాటి ప్రభాకర్, కోశాధికారి గా బానోత్ విజయ లక్ష్మి.. తదితరుల ని చింతకాని మండల కమిటీ గా ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు




# పాలేరులో కాంగ్రెస్ జోరు...

**– 20కి బీఆర్ఎస్ కుటుంబాలు హస్తం గూటికి**

సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్/కూసుమంచి : గ్రామ పంచాయతీ ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో పాలేరు నియోజకవర్గ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాల నుంచి ఇరవై కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో మంగళవారం చేరాయి.

**తీర్థాల నుంచి 10 కుటుంబాల చేరిక**

ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామానికి చెందిన పది కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొన్నాయి. బోడా వెంకన్న ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. చేరిన వారిలో భూక్యా బాస్ నాయక్, భూక్యా మోతిలాల్, సీతల అనంతరాములు, సీతల వీరన్న, సీతల నాగరాజు, సీతల శంకర్, భూక్యా బాస్, తేజావత్ శివ, తేజావత్ సురేష్ తదితరులు ఉన్నారు. వీరికి ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో




క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.
మంగళిబండ తండా నుంచి ఉప సర్పంచ్ సహా...
అదేవిధంగా కూసుమంచి మండలం మంగళితండా నుంచి కూడా బీఆర్ఎస్‌కు చెందిన ఉప సర్పంచ్ తేజావత్ బాలకృష్ణ సహా మరో పది కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొన్నారు. తేజావత్ సుబాస్, తేజావత్ నరేష్, బానోత్ శ్రీను, తేజావత్ శోభన్, తేజావత్ కృష్ణ, తేజావత్ గోపి, బానోతు సింహాద్రి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కూడా క్యాంపు కార్యాలయంలో తుంబూరు దయాకర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తేజావత్ వెంకట్, తేజావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి.



- వసతిగృహాలలో విద్యార్థుల రక్షణ, సంరక్షణకు అధిక ప్రాధాన్యత.
- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.

అనకాపల్లి, సి కే న్యూస్ డిసెంబర్ 02: జిల్లాలో పదవతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అదికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం నుండి గిరిజిన, సాంఘిక సంక్షేమ, బి.సి.సంక్షేమ, కెజిబివి, విద్యాశాఖ అధికారులు, వసతిగృహాల సంక్షేమ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వసతిగృహాలలో విద్యార్థుల హాజరు, పరీక్షల ముందస్తు ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, విద్యాప్రమాణాల మెరుగు పరచుటకు తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.
సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వసతిగృహాలలో ఉంటున్న విద్యార్థులు అందరూ పది, ఇంటర్ పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చదివించాలన్నారు. శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు మ్నెదటి ప్రయత్నం లోనే ఉత్తీర్ణులు అయ్యేలా సాధన చేయించాలని సూచించారు. పబ్లిక్ పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులు అందరూ వసతిగృహాల లోనే ఉండాలని, పరీక్షలకు సన్నద్ధం కావాలని, పరీక్షలు పూర్తయిన పిదపమాత్రమే ఇంటికి పంపించాలన్నారు. విద్యార్థుల రక్షణ, సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వసతిగృహం నుండి పాఠశాలలకు వెళ్లు విద్యార్థులు పాఠశాలలలకు క్షేమంగా వెళ్లిన విషయం ఉపాద్యాయులను అడిగి తెలుసు కోవాలని, నిత్యం పర్యవేక్షణ చేసుకోవాలని తెలిపారు. బాలికల హాస్టలు లోనికి సిబ్బంది తప్ప ఇతరులకు ప్రవేశం అనుమతించకూడద న్నారు. విద్యార్థులకు రక్షిత మంచి నీరు, నాణ్యమైన బోజనం, నిరంతర వైద్యపరీక్షలు అందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శద్ధ తీసుకొని సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణ అందించాలన్నారు. ప్రతి రోజు చదవటం వ్రాయటం తర్ఫీదు చేయాలని, మోడల్ పేపర్లతో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా పరీక్షలకు హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వసతిగృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని, వర్షంనీరు, మురుగునీరు నిల్వలేకుండా చూడాలని, తుప్పలు లేకుండా శుభ్రంచేయాలని, కుక్కలు లోనికి రాకుండా చర్యలుతీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు షెడ్యూలు ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా బి.సి.వెల్ఫేర్ అదికారి కె.శ్రీదేవి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జి.మంగవేణి, జిల్లా సాంఘిక సంక్షేమ అదికారి బి.రామనాథం, ఎస్ఎస్ ఎపిసి పి. అప్పారావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి వినోద్ బాబు, ఇతర అధికారులు హాజరైనారు.

## లచ్చ తండా గ్రామం నుంచి బిజెపి పార్టీలో భారీ చేరికలు...



సికె న్యూస్ ప్రతినిధి
టేకులపల్లి మండలం లచ్చ తండా గ్రామపంచాయతీ నుండి బోడ సురేష్ నాయక్, భూక్యా మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో భారీ ఎత్తున తండా బిడ్డలు చేరడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం చూసి భారతీయ జనతా పార్టీలో చేరినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు, రేపు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో టేకులపల్లి మండలంలో బిజెపి పార్టీ జెండా ఎగరాలని కోరారు..
బీజేపీ పార్టీ లో చేరిన వారు భూక్యా మంగీలాల్ నాయక్, గుగులోత్ మాణిచంద్, భూక్యా గన్న, భూక్యా భావషింగ్, గుగులోత్ సక్రం, గుగులోత్ భీమా, జాటోత్ సేవ్య, నునవత్ బిచ్చ, గుగులోత్ మంగ్యా, భూక్యా మంకత్య, ఇస్లావత్ సామ్య, భూక్యా సల్తా, భూక్యా శారదా, భూక్యా సీతా, బోడ కళ్యాణ్ నాయక్, జాటోత్ ప్రేమ్ నాయక్, భూక్యా గిరిబాబు, అజ్మీరా చంప్లి చేర్యారు..
ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కో కన్వీనర్ శ్రీనివాస్ , టేకులపల్లి మండల అధ్యక్షులు తేజావత్ శంబు నాయక్, మండల సీనియర్ నాయకులు ద్రావ్ శింగ్,జిల్లా నాయకులు దారావత్ బాలాజీ నాయక్, బీజేపీ పార్టీ మండల కన్వీనర్ భూక్యా రవి రాథోడ్, మండల నాయకులు బోడ పుణ్య నాయక్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు బోడ గంగ, మండల ఉపాధ్యక్షులు బోడ నవీన్ నాయక్, ప్రధాన కార్యదర్శి బాధవత్ సురేష్ నాయక్, నాగేందర్ నాయక్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కానుగుల జమాల్,ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఈర్ల అప్పారావు, మండల సీనియర్ నాయకులు చిక్క వెంకటేశ్వర్లు, నెల్లూరి సత్యం ,బానోత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కేబినెట్ ప్రక్షాళన శ్రీధర్ బాబుకు కీలక బాధ్యతలు



**హైదరాబాద్, డిసెంబర్ 2, :**తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో త్వరలో పునర్వ్యవస్థీకరణ జరగబోతోంది. మరో వారం, పదిరోజుల్లో ఈ మార్పులు ఉండే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలోసుమారు నలుగురు లేదా ఐదుగురు మంత్రులను తప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ పునర్వ్యవస్థీకరణలో ముఖ్యంగా కొత్త వారికి చోటు కల్పించడంతో పాటు, పార్టీ విధేయత, సామాజిక సమీకరణాలు కీలకంగామారనున్నాయికాంగ్రెస్ పార్టీకి ఇటీవలే తిరిగి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాలపై ఇదిప్రభావం చూపనుంది.ప్రస్తుత మంత్రుల్లో ఒకరైన జూపల్లి క ృషా?రావును మంత్రివర్గం నుండి తప్పించే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.కొండా సురేఖ స్థానంలో ఉత్తమ్ పద్మావతికి అవకాశంమంత్రి కొండాసురేఖను తప్పించి, ఆమె స్థానంలో మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి దక్కవచ్చని తెలుస్తోంది.ప్రస్తుతం మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డినికేంద్ర రాజకీయాలకు పంపి, ఏఐసీసీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మంత్రి పొన్నం ప్రభాకర్ను తప్పించి, ఆయన స్థానంలో ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్కు మంత్రివర్గంలో చోటు కల్పించేయోచనలో అధిషా'నం ఉన్నట్లు తెలుస్తోంది. పొన్నం ప్రభాకర్‌ను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉంది.ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబును కీలకమైన హెూంమంత్రిత్వ శాఖకు మార్చడంతో పాటు, రాష్ట్ర పీసీసీచీఫ్ బాధ్యతలను కూడా అప్పగించే ఆలోచనలో పార్టీ నాయకత్వం ఉన్నట్లు సమాచారం.ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన టీమ్‌ను మరింత బలోపేతం చేసుకోవాలని, వచ్చే ఎన్నికలను ద ృష్టిలో ఉంచుకుని సామాజిక, ప్రాంతీయ సమతుల్యతను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పులపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# హైదరాబాద్ సిటీపై కోకాపేట ఎఫెక్ట్ సొంత ఇంటి కలగా మారుతున్న వేళ




హైదరాబాద్‌లో ఇప్పుడు ఔటర్ రింగ్ రోడ్ సమీపానికి వెళ్లి ఓ 1000 ఎస్ఎఫ్టీ అపార్టుమెంట్ కొనుక్కోవాలంటే కనీసం కోటి రూపాయలు అవుతోంది. ఇక స్కై స్క్రాపర్లలో అయితే కనీసం రెండు కోట్లు అవుతోంది. ఓమధ్యతరగతి జీవి .. కోటి పెట్టి ఇల్లు కొనగలరా?. రూ. 50 లక్షలు అయితేనే జీవితాంతం ఈఎంఐ కట్టుకుంటూ ఓ ఇల్లు కొనగలరు?. అలాంటి పరిస్థితుల్లో భూముల రేట్లను వేలం పెట్టి మరీ రికార్డుల మీద రికార్డులుస ృష్టించే దిశగా అమ్ముతూంటే.. ఇక మధ్యతరగతికి అందుబాటులో ఇళ్లు ఉంటాయా?ప్రభుత్వం కోకాపేట్‌లో భూములు వేలం వేస్తోంది. ఒక్క ఎకరానికి 150 కోట్లు దాటిపోతోంది. ఈ ధరలు చూస్తుంటే సామాన్యులకుఇల్లు కొనడం కలలా మారిపోయింది. ఈ వేలాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బాగా లాభం చేస్తున్నాయి. బడా రియల్ ఎస్టేట్ సంస్థలు భూములు కొని లగ్జరీ ఫ్లాట్లు కడుతున్నాయి. కోకాపేటలో ఒక్కో ఫ్లాట్ 4 నుంచి10 కోట్ల వరకు ఉంటుంది. ఈ ఫ్లాట్లు కొనేవాళ్లు కేవలం బాగా సంపాదించే వాళ్లే. కోకాపేట్ ధరలు పెరిగితే దాని పక్కనే ఉన్న మణికొండ, నర్సింగి, గచ్చిబౌలి ధరలు కూడా పెరుగుతాయి. ఆ తెల్లాపూర్, ఆ తర్వాత కొల్లూరు వరకూ ఇప్పుడు మధ్యతరగతి వాళ్లు హైదరాబాద్‌లో ఇల్లు కొనాలంటే కనీసం 1.5 నుంచి 2 కోట్లు కావాలి. ప్రభుత్వానికి వేలం ద్వారా వేల కోట్లు వస్తున్నాయి. ఆ డబ్బుతో రోడ్లు, మెట్రో విస్తరణ, ఇతరఅభివ ృద్ధి పనులు చేస్తామని అంటోంది. కానీ పథకాల అమలు కోసమే అని అందరికీ తెలుసు. ఇప్పుడు హైదరాబాద్‌లో రెండే రకాల ఇళ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి %-- % చాలా ఖరీదైన లగ్జరీ ఫ్లాట్లు, లేదా నగరంబయట చాలా దూరంలో ఉండే చిన్న ఫ్లాట్లు. మధ్యలో మధ్యతరగతి వాళ్లకు తగిన ఇళ్లు దాదాపు లేవు. గతంలో బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్ మాత్రమే ఖరీదుగా ఉండేవి. ఇప్పుడు కోకాపేట్, గచ్చిబౌలి కూడా అలాంటిస్థాయికి వచ్చేశాయి. ఇక హైదరాబాద్ నగరం మొత్తం మధ్యతరగతి వారికి ఇల్లు లేదు అన్నట్టు మారిపోతోంది. ప్రభుత్వం ఇలాగే వేలాలు పెడుతూ పోతే రేపు మధ్యతరగతి వాళ్లు నగరం బయటకు వెళ్లిపోవాల్సి వస్తుంది.లేదా ఇల్లు కొనే కలనే వదులుకోవాల్సి వస్తుంది. డబ్బు ఉన్నవాళ్లకు హైదరాబాద్ స్వర్గం అయిపోతోంది. డబ్బు లేని వాళ్లకు ఇక్కడ స్థలం లేకుండా పోతోంది.ప్రభుత్వం ఆదాయం మాత్రమే చూసుకుంటోంది. వేలం వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక పరిస్థితుల మార్పును ఊహించడం లేదు. కొంత మంది బిల్డర్లు భారీగాఖర్చు పెట్టి భూములు కొనుగోలు చేయడం వల్ల ఆ ప్రభావం హైదరాబాద్ మొత్తం పడుతుంది. రియల్ ఎస్టేట్ భూమ్ ఉందనిచెప్పి అన్ని చోట్లా ధరలు పెంచుతారు. గత కొంత కాలంగా ఇదే జరుగుతోంది. చిన్న బిల్డర్లు.. ఏ సౌకర్యాలు లేని అపార్టుమెంట్లలోనే ఇప్పుడు డబుల్ బెడ్ రూం 70 లక్షలకు అమ్ముతున్నారంటే.. ఇక సామాన్యుడుఎలా సొంత ఇంటి కలను నిజం చేసుకోగలడు. హైదరాబాద్‌లో ఒక్క ఐటీ వర్గం... అది కూడా ఉన్న వైట్ కాలర్ జాబ్స్ చేసే వారికి మాత్రమే ప్రస్తుతం ఇళ్ల కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయి. వారి డిమాండ్‌పరిమితం. త్వరలో ఈ బూమ్ బద్దలయ్యే అవకాశం ఉంది. మరో వైపు మధ్యతరగతికి అందుబాటు ధరల ఇళ్లను నిర్మించడానికి సిద్ధమే కానీ.. భూమి తక్కువ ధరకు ప్రభుత్వం ఇస్తే చాలని అంటున్నారు. వందల కోట్లుపెట్టి భూమి కొని.. తక్కువ ధరలకు ఎలా అమ్ముతామని ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం ఆదాయం కోసమే వేలం వెర్రిగా భూములను వేలం వేస్తే.. ఆ ప్రభావం మధ్యతరగతిపై ఎక్కువగా పడుతోంది. దీనికి పరిష్కారాన్నిప్రభుత్వం కూడా ఆలోచించాల్సిందే.

# కన్నీళ్లు తెప్పిస్తున్న రైతు ఆత్మహత్య

వ్యవసాయం చేస్తున్న రైతులకు ఎన్నో నష్టాలు వస్తున్నాయని, అతికష్టమ్మీద పంట పండిస్తే దానికి మద్దతు ధర రాదని ఆవేదన వ్యక్తం చేస్తూ కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వమేరైతులను ఆదుకోవాలని, ఎక్కువ మద్దతు ధర ఇవ్వాలని, సబ్సిడీలు ఇచ్చి ఆదుకోవాలని.. తమకు ఆత్మహత్యలు తప్ప మరో మార్గం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ బానోతు వీరన్న సెల్ఫీ వీడియోలో ఆవేదన వ్యక్తంచేశారు. పురుగుల మందు తాగిన తరువాత తమ బాధను చెప్పుకుంటూ తీసిన సెల్ఫీ వీడియో వైరల్ అవుతోంది. రైతు ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.ఖమ్మంజిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక,అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నానని.. మద్దతు ధర కల్పించాలని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలకు నిదర్శనం అని విమర్శించారు.కౌలు రైతు వీరన్నది ఆత్మహత్యకాదు, ప్రభుత్వం చేసిన హత్య. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని కారణంగా ఆర్థిక తోడ్పాటు లేక, అప్పులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కౌలురైతులకు ఏడాదికి రూ. 15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, ఓట్లు వేశాక రైతులను మోసం చేయడం దుర్మార్గం. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు బలవుతున్నారు. సెల్ఫీ వీడియోలో రైతు వీరన్న చెప్పిన మాటలకైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చలనం వస్తుందా?. ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు. ఇంకెంత మంది రైతులనుబలి తీసుకుంటారు?' అని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలనిడిమాండ్ చేశారు. రైతులు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని విన్నవిస్తున్నాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కలిసి పోరాటం చేద్దాం. రైతులకు అండగాబీఆర్ఎస్ పార్టీ ఉంటుంది. తెలంగాణలో మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని' హరీష్ రావు అన్నదాతలకు సూచించారు.

## ఫుట్ బాల్ ప్రాక్టీస్ లో రేవంత్...

తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్‌లో సీరియస్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. డిసెంబర్ 13న ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయక్రికెట్ స్టేడియంలో జరిగే 'గోట్ కప్' ఫ్రెండ్లీ మ్యాచ్‌లో సీఎం తన జట్టుతో కలిసి మెస్సీ టీమ్‌తో పోటీపడనున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫుట్ బాల్ అంటే చాలా ఇష్టం. గతంలో కూడా..ఆయన హెచ్ సీయూ స్టూడెంట్స్ తో
కలిసి ఫుట్ బాల్ ఆడిన సందరాలేు ఉన్నాయి. వివిధ మైదానాల్లో ఆటవిడుపుగా ఫుట్ బాల్ ఆడారు. ఇప్పుడు ఏకంగా మెస్సీతో కలిసి ఆడే అవకాశం రావడంతో మరింత చురుగ్గా ప్రాక్టీస్ చేస్తున్నారు. గోట్ ఇండియాటూర్' భాగంగా ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. మెస్సీ టీంతో తలపడే జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ కెప్టెన్సీ వహించే అవకాశం ఉంది. ప్రభుత్వ స్కూల్స్‌కు చెందిన ఫుట్ బాల్ ప్లేయర్లు రేవంత్ టీంలోఆడనున్నారు. ఆర్ఆర్ 9 జెర్సీతో సీఎం బరిలోకి దిగనున్నారు. ఎంతో బిజీ ఉన్నప్పటికీ ఈ మ్యాచ్ కోసం సీఎం రేవంత్ ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్నారు. ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్న సీఎం రేవంత్ ఫొటోలు ప్రస్తుతం సోషల్
మీడియాలో వైరల్‌గా మారాయి. అలాగే ఈ ఫోటోలను కాంగ్రెస్ శ్రేణులు, రేవంత్ అభిమానులు షేర్ చేస్తున్నారు.ఫుట్‌బాల్ ఇష్టపడే సీఎం రేవంత్ రెడ్డి, తన వర్క్ షెడ్యూల్‌లో రాత్రి సమయాల్లో కూడా ప్రాక్టీస్ చేస్తున్నారు.ఉప్పల్ స్టేడియంలో స్థానిక ఫుట్‌బాల్ ఆటగాళ్లతో కలిసి ముమ్మరంగా ప్రాక్టీస్ చేశారు. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ 14 సంవత్సరాల తర్వాత ఇండియాను మళ్లీ సందర్శిస్తున్నాడు. GOATఇండియా టూర్ 2025 పేరిట డిసెంబర్ 13 నుంచి 15 వరకు నాలుగు నగరాల్లో ఈ టూర్ జరగనుంది. ఫుట్‌బాల్, సంగీతం, సాంస్క ృతిక కార్యక్రమాలు, ఫ్యాన్ మీటింగ్‌లతో కూడిన ఈ ఈవెంట్ బిజీగా సాగనుంది. మెస్సీ టూర్ డిసెంబర్ 13న కోల్‌కతాలో ప్రారంభమై, హైదరాబాద్, ముంబై, ఢిల్లీలో జరిగి ముగుస్తుంది. ఇది ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, కాన్సర్ట్‌లు, చారిటీ ఈవెంట్‌లు, మీట్-అండ్-గ్రీట్ సెషన్‌లతో కూడిన మల్టీ-సిటీ ఫెస్టివల్‌వంటివి ఉంటాయి. టికెట్లు జొమాటో డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. మెస్సీ డిసెంబర్ 12న కోల్‌కతాలో ల్యాండ్ అవుతాడు. 2011 తర్వాత మెస్సీ మొదటి ఇండియా సందర్శన. ఈ టూర్‌కుకారణం 2025 దుర్గా పూజల్లో కోల్‌కతాలో మెస్సీ స్టాచ్యూ ఏర్పాటు. ప్రమోటర్ సతద్రు దత్తా 8 నెలలు ప్రయత్నించి మెస్సీ, అతని తండ్రి జార్జ్‌తో సమావేశమై, ఫిబ్రవరి 2025లో ఫైనల్ ప్లాన్ ఆమోదించారు.


## వేరు వేరు ఘటనల్లో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య




పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రగతి నగర్ లో ఉరేసుకుని విద్యార్థి మంజునాథ్(18) ఆత్మహత్య చేసుకొన్నాడు. ప్రగతి జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మంజునాథ్ తన నివాసం లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఆసుపత్రి కి తరలించి దర్యాప్తు చేస్తున్నరు.మరో ఘటనలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని కాలేజీలో ఆత్మహత్య చేసుకుంది. బాచుపల్లి శ్రీ చైతన్య ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని వర్షిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది . మహబూబ్నగర్ జిల్లా మక్తల్ కుచెందిన వర్షిత (16) ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది.. హాస్టల్ నిర్వాహకుల సమాచారం తో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు..వర్షిత మృతదేహాన్ని ఆసుపత్రి కి తరలించారు.

## వచ్చే మార్చి 1 న కిమ్స్ ప్రాంగణంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు

వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 28, మార్చి 1 వ తేదీలలో అంబేద్క ర్ కోనసీమ జిల్లా అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నట్లు చైతన్య విద్యా సంస్థల ఛైర్మన్‌చైతన్య రాజు తెలిపారు.అమలాపురం కిమ్స్ వైద్య కళాశాలలో జరిగిన కార్యక్ర మంలో తెలుగు మహాసభల పోస్టర్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్యే అయితాబ త్తుల ఆనందరావు ఆవిష్కరించా రు.ఈ
సందర్భంగా ఛైర్మన్ చైతన్య రాజు మాట్లాడుతూ తెలుగు మహా సభలకు తొలి రోజున రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, రెండవ రోజున ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతారని తెలిపారు.పలువురుకేంద్ర మంత్రు లు, రాష్ట్రాల గవర్నర్ లు, ప్రముఖ సాహితీ వేత్తలు, కవులు కళాకారు లు తెలుగు పండుగలో పాల్గొంటా రని పేర్కొన్నారు.తెలుగు భాష, సాహిత్య సంస్కృతుల సమ్మేళనమే ప్రపంచ తెలుగు మహాసభ ల
ఉద్దేశమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులను ఏకం చేసే అద్భుత వేదిక తెలుగు మహా సభలని ఈ వేడుకలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని చైతన్య రాజు కోరారు.అయిదు వేదికలపై వివిధరంగాలలో నిష్ణాతు లైన సుమారు 1600 మంది ప్రము ఖులను సత్కరించడం జరుగుతుందన్నారు. పలువురు తెలుగు ప్రముఖులను అవార్డులతో సత్కరించడం జరుగుతుందని చైతన్య రాజు తెలిపారు. తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, కిమ్స్ ఛైర్మన్ చైతన్య రాజు, అమలాపురం పట్టణ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# రక్తనాళాల్లో పూడికలు రాకుండా ఉండాలా?

# ఈ 5 పానీయాలు మీ కోసమే!

**ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మరణాలకు గుండె జబ్బులే కారణం**

**ధమనుల్లో కొవ్వు పేరుకుపోవడమే గుండెపోటుకు ప్రధాన హేతువు**

**కొన్ని సహజ పానీయాలతో ధమనుల్లో పూడికను నివారించవచ్చు**

**గ్రీన్ టీ, దానిమ్మ రసం, బీట్‌రూట్ జ్యూస్ గుండెకు ఎంతో మేలు**

**ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు ఈ పానీయాలు తీసుకోవాలి**

**ఇవి కేవలం నివారణకే, ఇప్పటికే ఉన్న సమస్యలకు వైద్యులను సంప్రదించాలి**

ఆధునిక జీవనశైలి కారణంగా ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బుల బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ మహమ్మారి కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. గుండె జబ్బులకు ప్రధాన కారణాల్లో ఒకటి ధమనుల్లో (ఆర్టరీలలో) 'ప్లాక్' పేరుకుపోవడం. ఈ కొవ్వు పదార్థాలు రక్త ప్రసరణకు అడ్డుగోడగా మారి, గుండెపోటు వంటి ప్రాణాంతక సమస్యలకు దారితీస్తాయి.అయితే, జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా ఈ ముప్పును చాలా వరకు నివారించవచ్చు. బరువును అదుపులో ఉంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం చాలా ముఖ్యం. వీటితో పాటు కొన్ని ప్రత్యేకమైన సహజ పానీయాలు కూడా ధమనుల్లో ప్లాక్ ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

ఒక ముఖ్యమైన విషయం గమనించాలి. ఈ పానీయాలు రక్తనాళాల్లో కొత్తగా ప్లాక్ ఏర్పడకుండా నివారిస్తాయే తప్ప, ఇప్పటికే పేరుకుపోయిన కొవ్వును తొలగించలేవు.

**1. గ్రీన్ టీ**

గ్రీన్ టీలో 'కాటెకిన్స్' అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ (%ఎణూ%) స్థాయిలను తగ్గించి, ఆక్సిడేటివ్ ఒత్తిడిని నియంత్రిస్తాయి. తద్వారా ధమనుల్లో ప్లాక్ ఏర్పడటాన్ని అడ్డుకుంటాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (%చీ×ఎ%) పరిశోధన ప్రకారం, రోజూ 2-3 కప్పుల గ్రీన్ టీ తాగడం వల్ల రక్తనాళాల పనితీరు మెరుగుపడి, రక్త ప్రసరణ సాఫీగా జరుగుతుంది. మంచి ఫలితాల కోసం చక్కెర లేకుండా తాగడం ఉత్తమం.

**2. దానిమ్మ రసం**

గుండె ఆరోగ్యానికి దానిమ్మ ఒక వరం లాంటిది. దీని రసంలో ఉండే ప్యూనికలగిన్స్, యాంథోసైయనిన్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాలను వాపు, ఇతర రుగ్మతల నుంచి కాపాడతాయి. సైన్స్‌డైరెక్ట్ పరిశోధనల ప్రకారం, రోజూ ఒక కప్పు దానిమ్మ రసం తాగడం వల్ల ధమనుల్లో ప్లాక్ వృద్ధిని నివారించవచ్చు. కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్‌ను అడ్డుకోవడం ద్వారా ఇది గుండెకు రక్షణ కల్పిస్తుంది.

**3. బీట్‌రూట్ రసం**

బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారతాయి. ఈ నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను రిలాక్స్ చేసి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉండి, ధమనులు గట్టిపడకుండా ఉంటాయి. రోజూ బీట్‌రూట్ రసం తాగడం వల్ల కొలెస్ట్రాల్ జీవక్రియ కూడా మెరుగుపడుతుంది.

**4. పసుపు పాలు**

పసుపులో ఉండే 'కుర్కుమిన్' అనే సమ్మేళనానికి అద్భుతమైన యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది ధమనుల్లోని ప్లాక్‌ను స్థిరంగా ఉంచి, అది దెబ్బతినకుండా చూస్తుంది. పసుపు పాలలో చిటికెడు నల్ల మిరియాల పొడి కలుపుకుని తాగితే, శరీరం కుర్కుమిన్‌ను సులభంగా గ్రహిస్తుందని %ూవీజ% పరిశోధనలు చెబుతున్నాయి. ఇది ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి గుండెను కాపాడుతుంది.

**5. మందార టీ (హిబిస్కస్ టీ)**

మందార పువ్వులతో చేసే ఈ టీలో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రక్తపోటును, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. మందార టీలోని యాంథోసైయనిన్స్ సహజంగా నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచి రక్త ప్రసరణను సులభతరం చేస్తాయి.

# రోజూ పైనాపిల్ తింటున్నారా? మీ శరీరంలో జరిగే అద్భుత మార్పులివే!

**జీర్ణశక్తి నుంచి గుండె ఆరోగ్యం వరకు.. పైనాపిల్‌తో అన్నీ!**

**రోజూ ఓ ముక్క పైనాపిల్.. ఆరోగ్యానికి తిరుగులేని భరోసా**

**మీ డైట్‌లో పైనాపిల్.. నిత్య యవ్వనానికి, ఆరోగ్యానికి కీలకం**



చూడగానే నోరూరించే పైనాపిల్ పండు కేవలం రుచికి మాత్రమే పరిమితం కాదు. దాని వెనుక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. రోజూ కొద్ది మోతాదులో పైనాపిల్ తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడటం నుంచి రోగనిరోధక శక్తి పెరగడం వరకు మన శరీరంలో అనేక సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ పండును మీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం.

**జీర్ణవ్యవస్థకు మేలు:**

భోజనం తర్వాత కడుపు భారంగా అనిపించే వారికి పైనాపిల్ ఒక మంచి మిత్రుడిలా పనిచేస్తుంది. ఇందులో ఉండే "బ్రోమెలైన్" అనే ఎంజైమ్ ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. బయో రిసోర్స్ టెక్నాలజీ రిపోర్ట్స్ ప్రకారం, ఈ ఎంజైమ్ పోషకాలను శరీరం గ్రహించేలా ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్ కడుపు ఉబ్బరం తగ్గించి, జీర్ణవ్యవస్థను సమతుల్యంగా ఉంచుతుంది.

**పెరిగే రోగనిరోధక శక్తి:**

పైనాపిల్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఒక కప్పు పైనాపిల్ ముక్కలు మన రోజువారీ విటమిన్ సి అవసరంలో సగానికి పైగా అందిస్తాయి. ఇది రోగనిరోధక కణాలను బలోపేతం చేస్తుంది. అలాగే, బ్రోమెలైన్ శ్లేష్మాన్ని తగ్గించి, జలుబు లేదా అలర్జీల సమయంలో ఉపశమనాన్ని కలిగిస్తుందని తాజా పరిశోధనలు చెబుతున్నాయి.

**చర్మ సౌందర్యం, బరువు నియంత్రణ:**

క్రమం తప్పకుండా పైనాపిల్ తినడం వల్ల కొన్ని వారాల్లోనే మీ చర్మంలో తేడాను గమనించవచ్చు. ఇందులోని విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని బిగుతుగా, మృదువుగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు చర్మంపై ముడతలు, మచ్చలను నివారిస్తాయి. అధిక నీటిశాతం, ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని కలిగించి, బరువు నియంత్రణకు దోహదపడతాయి. తక్కువ కేలరీలు ఉండటం వల్ల తియ్యటి పదార్థాలు తినాలనే కోరికను ఇది తగ్గిస్తుంది.

**వాపులు, కండరాల నొప్పులకు చెక్:**

పైనాపిల్‌లోని బ్రోమెలైన్‌కు వాపులను తగ్గించే గుణం ఉంది. వ్యాయామం తర్వాత కలిగే కండరాల నొప్పులు, వాపుల నుంచి ఇది ఉపశమనం కలిగిస్తుంది. శరీర అలసటను తగ్గించి, త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించి గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

**ఎప్పుడు, ఎంత తినాలి?:**

పైనాపిల్‌ను ఉదయం లేదా మధ్యాహ్నం పూట తినడం ఉత్తమమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. భోజనం తర్వాత తింటే జీర్ణక్రియకు మరింత సహాయపడుతుంది. అయితే, రాత్రిపూట దీనికి దూరంగా ఉండటం మంచిది. రోజుకు 100 గ్రాముల పైనాపిల్ (కొన్ని ముక్కలు) తినడం ఆరోగ్యానికి శ్రేయస్కరం.

**ఎవరు జాగ్రత్తగా ఉండాలి?**

యాసిడ్ రిఫ్లక్స్, అల్సర్లు ఉన్నవారు పైనాపిల్‌కు దూరంగా ఉండాలి. దీనిలోని ఆమ్లత్వం ఎసిడిటీ సమస్యను పెంచవచ్చు. అలాగే, మధుమేహం ఉన్నవారు వైద్యుల సలహా మేరకు పరిమితంగా తీసుకోవాలి. చిన్న చిన్న ఆరోగ్యకరమైన అలవాట్లే దీర్ఘకాలంలో మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ కొన్ని పైనాపిల్ ముక్కలు తినడం అలాంటి ఒక మంచి అలవాటు.

## ఉద్యోగం చేస్తూ 30% పన్ను కడుతున్నారా..?

## ధనవంతుల 'టాక్స్ సీక్రెట్' ఇదే..




ఆదాయపు పన్ను నిర్ధేశించిన పరిమితులకు మించి ఆదాయం కలిగిన ప్రతి ఒక్కరూ పన్ను కట్టాల్సిందే. దీనిలో ఎక్కువగా శాలరీడ్ ఉద్యోగులు చేతికి జీతం అందుకోవటానికి ముందే కట్టింగ్స్ చూస్తుంటారు. ఎక్కువ ప్యాకేజీ ఉన్న వారు ఏడాదికి 30 శాతం వరకు పన్నుల రూపంలోనే కట్టాల్సి వస్తోందని బాధపడుతున్న సంగతి తెలిసిందే. కానీ వీరి కంటే ఎక్కువ సంపాదిస్తున్న అల్ట్రా రిచ్ మాత్రం తక్కువ టాక్సులు లేదా సున్నా టాక్సులు కడుతున్నారు. అయితే దీని వెనుక ఉన్న రహస్యం గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

దేశంలో వ్యవసాయం అంటే కష్టపడే అన్నదాత, అప్పుల ఊబి, పండిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం అనే వాస్తవాలే చాలా మందికి తెలుసు. కానీ అత్యంత ధనవంతుల దృష్టిలో వ్యవసాయం అనేది చట్టబద్ధంగా పన్ను ఎగవేసేందుకు ఒక 'క్లీన్ ట్రిక్'గా మారింది. ఈ విషయం చాలా మంది సామాన్య ప్రజలకు తెలియదు. జీతంపై ఆధారపడి జీవించే ఉద్యోగులు 30% వరకు పన్ను చెల్లిస్తుంటే, చాలా మంది బడా బాబులు మాత్రం తమను తాము రైతులుగా చూపుతూ సున్నా పన్ను చెల్లిస్తున్నారు. అయితే ఇదెలా సాధ్యమో ఇప్పుడు తెలుసుకుందాం..

**సున్నా పన్ను వెనుక ఉన్న రహస్యం..**

భారతదేశంలో వ్యవసాయ ఆదాయంపై పన్ను సున్నాగా ఉంచబడింది. ఇది నిజమైన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు. కానీ.. అపార సంపద ఉన్న వ్యక్తులు, సెలబ్రిటీలు చట్టంలోని ఈ లొసుగును అడ్డం పెట్టుకుని తమ ఆదాయాన్ని వ్యవసాయం నుంచి వచ్చినట్లుగా చూపి, పన్ను కట్టడం నుంచి తప్పించుకుంట్లు ఇన్వెస్టర్ ఆశిష్ కుమార్ మెహర్ ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

ఆశిష్ కుమార్ మెహర్ పోస్టు ప్రకారం.. షారుఖ్ ఖాన్ అలీబాగ్‌లోని తన భూమిని వ్యవసాయ భూమిగా చూపించారు. ఈ విషయంలో నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆయనకు రూ.3.09 కోట్ల జరిమానా కూడా విధించబడిందన్నారు.ఆయన కుమార్తె సుహానా ఖాన్ సైతం రూ.12.91 కోట్ల విలువైన వ్యవసాయ స్థలాన్ని కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇక బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ కూడా తన 'రైతు' హోదాను నిలబెట్టుకోవడానికి కోర్టులో న్యాయపోరాటం కూడా చేశారు. ఇవి వ్యవసాయ భూమిని పన్ను ఆదా కోసం ధనవంతులు ఎలా వినియోగిస్తున్నారో స్పష్టం చేస్తున్నాయి.

**పంటలే పండని నగరాల్లో 'కోటీశ్వరుల రైతులు'..**

దేశ రాజధాని ఢిల్లీ వంటి నగరాల్లో వ్యవసాయానికి పెద్దగా ఆస్కారం లేదు. అయినప్పటికీ ఈ ఒక్క నగరంలోనే 275 మంది తమను తాము 'కోటీశ్వరుల రైతులు'గా ప్రకటించుకున్నారు. వీరందరూ పన్ను లేకుండా సంపాదిస్తున్నవారే కావటం గమనార్హం. 2007 నుంచి 2015 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా 2,746 మంది తాము వ్యవసాయం ద్వారా కోటి రూపాయల కంటే ఎక్కువ ఆదాయం సంపాదించినట్లుగా చూపించారు. ఇందులో ఎక్కువ మంది ఢిల్లీ, ముంబై వంటి నగరాల నుంచే ఉన్నారు. ఈ మహానగరాల్లో పెద్ద ఎత్తున సాగు చేయడం అసాధ్యం అన్న విషయం తెలిసినప్పటికీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.ఒకవైపు దేశంలోని అనేక ప్రాంతాల్లో నిజమైన రైతులు అప్పుల్లో కూరుకుపోయి, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతుంటే.. మరోవైపు ధనవంతులు రైతులకు ఉపయోగపడాల్సిన లొసుగును వాడుకుని సులభంగా పన్ను నుంచి తప్పించుకోవడం వ్యవస్థలోని అసమానతలను, లోపాలను స్పష్టంగా తెలియజేస్తోంది.

## రోజురోజుకూ పడిపోతున్న రూపాయి: డాలర్‌తో 89.92కి చేరిన విలువ.. 90 దాటితే పరిస్థితి ఇదే..

భారత కరెన్సీ రూపాయి విలువ డాలర్ తో పోల్చితే పతనం కొనసాగుతోంది. ఇవాళ ఇంట్రాడేలో రూపాయి యూఎస్ డాలర్‌తో మారకపు విలువ 89.92 వద్ద సరికొత్త చారిత్రక కనిష్టాన్ని తాకింది. ఇది సోమవారం నమోదైన 89.78 రికార్డుకు మించిన పతనంగా ఉంది. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకు రూపాయి మారకపు విలువ డాలర్ తో పోల్చితే 4.85 శాతం పతనాన్ని నమోదు చేసింది. నవంబర్ 3 నుంచి చూస్తే.. రూపాయి విలువ డాలర్‌తో ఏకంగా ఒక రూపాయికి పైగా పడిపోయింది. ఈ పతనం కేవలం కొన్ని రోజుల ముందు ప్రభుత్వం ప్రకటించిన రెండవ త్రైమాసిక బలమైన 8.2% GDP తర్వాత జరిగింది. అలాగే మరికొన్ని రోజుల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ సమావేశాలకు ముందు జరగటం గమనార్హం.

**రూపాయి పతనానికి కారణాలేంటి..?**

రూపాయి పతనానికి ప్రధానంగా రెండు అంశాలు ఉన్నట్లు నిపుణులు అంటున్నారు. మ్నొదటిద గత కొద్ది రోజుల్లో నాన్-డెలివరబుల్ ఫార్వర్డ్(%చీణఖీ%) కాంట్రాక్టుల గడువు ముగియటమేనని కోటక్ సెక్యూరిటీస్‌కు చెందిన ఆనంద్య బెనర్జీ అన్నారు. వీటిని కవర్ చేయడం లేదా రోల్ ఓవర్ చేయడం కోసం మార్కెట్‌లో డాలర్లకు డిమాండ్ పెరిగిందని చెప్పారు. ఇక రెండవ కారణం విదేశీ పెట్టుబడిదారుల ప్రవర్తన. ఫారెన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (FPIలు) నిరంతరంగా భారత మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకుంటూ, రోజువారీగా డాలర్లను కొనుగోలు చేయడం కూడా రూపాయిపై ఒత్తిడి పెంచిందని డీఎస్పీ ఫైనాన్స్‌కు చెందిన జయేష్ మెహతా వెల్లడించారు. ఈ ఒత్తిడి సమయంలో RBI నుంచి పెద్దగా దీనిని నిరోధించే ప్రయత్నాలు కనిపించలేదని బెనర్జీ చెప్పారు.

**రూపాయి విలువ పతనం '90' దాటితే ప్రమాదమా..?**

డాలర్-రూపాయి మారకం విలువ ఒకవేళ 90 మార్కును దాటేస్తే.. చాలా మంది వ్యాపారులు నష్టాలను తగ్గించుకునేందుకు స్టాప్ లాస్ ట్రిగ్గర్ అవుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే రూపాయి విలువ మరింత వేగంగా క్షీణించి.. 91 మార్కు వైపు దూసుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అయితే 90 మార్కును దాటకుండా నిరోధించేందుకు ఆర్‌బీఐ డాలర్లను విక్రయించినట్లు తెలుస్తోంది. ప్రారంభ బలహీనత తర్వాత ప్రస్తుతం డాలర్-రూపాయి మారకం 89.76 వద్ద ట్రేడవుతోంది. ఈ క్రమంలో రిజర్వు బ్యాంక్ వడ్డీ రేట్ల తగ్గింపుతో పాటు 2026 మార్చి వరకు రూ.2 లక్షల కోట్ల విలువైన ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ ప్రకటించి రూపాయికి మద్దతు ఇవ్వాలన్నారు జయేష్ మెహతా.ఇప్పుడు అందరి మదిలో ఉన్న ప్రశ్న నెక్స్ట్ ఏంటి అన్నదే. ఈ క్రమంలో రానున్న రిజర్వు బ్యాంక్ మానిటరీ పాలసీ సమీక్ష, అంతర్జాతీయ మార్కెట్ల డైనమిక్స్ రూపాయి భవితవ్యాన్ని నిర్ణయించనున్నాయి. మార్కెట్ వర్గాలు ఇప్పుడు సెంట్రల్ బ్యాంక్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

# డైరెక్టర్ కోసం హీరో వెయిటింగ్ !



సప్తమి గౌడ వెల్వెట్ చీరలో అబ్బురపరుస్తుంది



అన్నీ అనుకున్నట్లు జరిగితే – ఎల్ సీ యూ – నుంచి – ఖైదీ 2 – ఇప్పటికే మొదలవ్వాలి. కానీ కార్తీ వేర్వేరు సినిమాలతో బిజీగా ఉండగా, లోకేష్ కనగరాజ్ తన పనుల్లో తాను బిజీగా ఉన్నాడు. మరి ఈ డిలేకి కారణం ఏంటి? అంటే? కొన్నాళ్ల పాటు డైరెక్షన్ పక్కన బెట్టి హీరోగా లక్ చెక్ చేసుకోవడమే. %-%కూలీ%-% రిలీజ్ అనంతరం లోకేష్ కనగరాజ్ హీరోగా మ్యాకప్ వేసుకున్న సంగతి తెలిసిందే. అరుణ్ మాథేశ్వర్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. లోకేష్ మార్క్ క్రైమ్ థ్రిల్లర్ కావడం..హీరో ఛాన్స్ అనే సరికి లోకేష్ కూడా వెయిటింగ్ ఎందుకుసుకున్నాడో? ఏమో గానీ మారు మాట్లాడకుండా పట్టాలెక్కించాడు ప్రాజెక్ట్.

**డిసెంబర్ లో రెండు రిలీజ్ లతో:**

డీసీ – అనే టైటిల్ తో తెరకెక్కుతోన్న చిత్రమిది. మరి ఈ సినిమా రిలీజ్ ఎప్పుడు అంటే వచ్చే ఏడాది సమ్మర్ వరకూ రిలీజ్ కాదు. మరి – ఖైదీ2 – మొదలయ్యేది ఎప్పుడు? అంటే రిలీజ్ తర్వాతేనని తెలుస్తోంది. దీంతో లోకేష్ కోసం కార్తీ వెయిట్ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం కార్తీ హీరోగా – మార్షల్ – అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా తప్ప మరే సినిమా షూటింగ్ దశలో లేదు. కార్తీ నటించిన – వా వాతయార్ – ఇప్పటికే రిలీజ్ కు రెడీ గా ఉంది. డిసెంబర్ లో ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కార్తీ నటిస్తోన్న మరో చిత్రం – సర్దార్ – 2 కూడా షూటింగ్ పూర్తి చేసుకుంది.

**కార్తీకి ఇదో కొత్త ఎక్స్ పీరియన్స్:**

ప్రస్తుతం ఆ ప్రాజెక్ట్ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఈ సినిమా వచ్చే ఏడాది ఆరంభంలో రిలీజ్ అవుతుంది. ఈ రెండు సినిమాలకు సంబంధించి కార్తీ కేవలం ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పూర్తి చేయాల్సి ఉంది. ఆ రెండు రిలీజ్ అయితే వాటి నుంచి పూర్తిగా రిలీవ్ అవుతాడు. – మార్షల్ – కూడా మరో రెండు..మూడు నెలల్లో షూటింగ్ పూర్తవుతుందని సమాచారం. ఆ తర్వాత – ఖైదీ 2 – మొదలయ్యే వరకూ కార్తీకి వెయిటింగ్ తప్పదు. ఆ వెయిటింగ్ లోకేష్ వల్లే. ఇలా డైరెక్టర్ కోసం హీరో వెయిట్ చేయడం అన్నది కార్తీ అనుభవంలో ఇదే తొలిసారి కావొచ్చు.

**కొత్త కథలు వినే ఛాన్సుంది:**

సాధారణంగా హీరోల కోసం డైరెక్టర్లు వెయిట్ చేస్తుంటారు. కానీ లోకేష్-కార్తీ మధ్య సన్నివేశం అందుకు భిన్నంగా కనిపిస్తుంది. మరి ఈ గ్యాప్ లో కార్తీ ఏం చేస్తాడు? అంటే కొత్త కథలు వినడానికి అవకాశం ఉంది. – మార్షల్ – కూడా నత్తనడకన షూటింగ్ జరుగుతుంది. దీంతో కార్తీ కి సమయం ఎక్కువ గానే దొరుకుతుంది. షూటింగ్ ఉంటే చేయడం లేదంటే కథలు వినడంపై నే దృష్టి పెడుతున్న ట్లు తెలుస్తోంది.



అనన్య పాండే తన ఫేవరెట్ లుక్స్‌లో ఒకదాన్ని షేర్ చేసింది

## బాహుబలి నిర్మాతలతో రామ్.. కెరీర్ లోనే ఫస్ట్ టైమ్ ఇలా!



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని అంటేనే మాస్ స్టెప్పులు, లవర్ బాయ్ లుక్స్ గుర్తొస్తాయి. 'ఇస్మార్ట్' ఎనర్జీతో బాక్సాఫీస్ ను షేక్ చేయడం అతని స్టైల్. అయితే ఎప్పుడూ ఒకే రకమైన కథలు చేస్తే కిక్ ఏముంటుంది? అందుకే ఈసారి రామ్ రూటు మార్చారు. ఆడియెన్స్ ను ఎంటర్టైన్ చేయడం మాత్రమే కాదు, ఈసారి సీటు అంచుల మీద కూర్చోబెట్టి భయపెట్టడానికి రెడీ అవుతున్నారు.ప్రస్తుతం 'ఆంధ్రా కింగ్ తాలూకా' సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న రామ్, తన తర్వాతి సినిమా కోసం ఒక షాకింగ్ డెసిషన్ తీసుకున్నారు. రొటీన్ కమర్షియల్ సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి, కెరీర్ లోనే మొట్టమొదటిసారిగా ఒక 'హారర్' కథను ఎంచుకున్నారు. రామ్ పోతినేని హారర్ సినిమా చేయడం అంటేనే ఒక సెన్సేషన్.ఈ క్రేజీ ప్రాజెక్ట్ కు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఏంటంటే.. ఈ సినిమాను నిర్మిస్తోంది సాక్షాత్తూ బాహుబలి లాంటి దృశ్యకావ్యాలను అందించిన 'ఆర్కా మీడియా వర్క్స్'. ఇండియాలోనే టాప్ ప్రొడక్షన్ హౌస్ గా పేరున్న ఆర్కా మీడియా, రామ్ తో సినిమా చేస్తుందంటే ఆ స్కేల్ ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోవచ్చు.ఇంత పెద్ద బ్యానర్, స్టార్ హీరో కాంబినేషన్ లో సినిమా అంటే బడా డైరెక్టర్ ఉంటారని అనుకోవడం సహజం. కానీ ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. ఈ సినిమాతో 'కిషోర్' అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. ఒక డెబ్యూ డైరెక్టర్ చెప్పిన కథకు రామ్, ఆర్కా నిర్మాతలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటే ఆ స్క్రిప్ట్ లో విషయం ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు.గతంలో విరుపాక్ష లాంటి సినిమాలు హారర్ జానర్ లో టాలీవుడ్ స్థాయిని పెంచాయి. ఇప్పుడు రామ్ లాంటి స్టార్ హీరో ఈ జానర్ లోకి రావడం కచ్చితంగా మంచి విషయమే. కొత్త దర్శకుడు కిషోర్ ఈ కథను కేవలం భయపెట్టడానికే కాకుండా, ఒక బలమైన ఎమోషన్ తో రాసుకున్నారని ఇన్ సైడ్ టాక్.'ఆంధ్రా కింగ్ తాలూకా'లో ఎమోషనల్ గా టచ్ చేసిన రామ్, నెక్స్ట్ ఆర్కా మీడియా ప్రాజెక్ట్ తో ఆడియెన్స్ లో భయం పుట్టించడానికి సిద్ధమయ్యారు. అధికారిక ప్రకటనతో పాటు మరిన్ని వివరాలు త్వరలోనే బయటకు రానున్నాయి. మరి ఆ సినిమా ఎలాంటి స్టైల్ లో ఉంటుందో చూడాలి.